www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయ దశమి శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 285 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | రాజమహేంద్రవరం సిటీ

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

జయజయహే మహిషాసుర మర్దని..


దసరా వచ్చింది.. సందడి తెచ్చింది.. ఊరూ వాడా భక్తిలో మునిగితేలారు.. బెజవాడ కనకదుర్గమ్మా తల్లీ అంటూ అమ్మను కొలిచారు.. శరణు మాతా శరణు అంటూ వేడుకున్నారు.. శరన్నవరాత్రులను ఘనంగా జరిపారు.. 8వ రోజైన శుక్రవారం రంగంపేట మండలం వడిశలేరు దేవీ ఆలయంలో దుర్గమ్మ మహిసుర మర్దని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.. జిల్లా వ్యాప్తంగా విజయదశమి సందడి కనిపించింది. ఉత్సవాల్లో నేడు చివరి రోజు శనివారం విజయదశమి సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. - లోపలి పేజీలో











పాదయాత్రగా విజయవాడ వెళ్లే భక్తులు జాగ్రత్తలు పాటించాలి : ఎస్పీ

రాజమహేంద్రవరం,అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా విజయవాడ కాలినడకన వెళ్లే భక్తులు మార్గంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు. రహదారులపై ప్రయాణించే సమయంలో రోడ్డుకు ఎడమ పక్కన మాత్రమే నడుస్తూ వాహనాల రాకపోకలను గమనించుకుంటూ ఉండాలన్నారు. సర్వీస్ రోడ్లు ఉన్న చోట వాటిని ఉపయోగించుకోవాలన్నారు. విశ్రాంతికి నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే సేదతీరాలన్నారు. రోడ్డుపై చివరన కూర్చోడం, పడుకోవడం వంటివి చేయరాదన్నారు. రాజమహేంద్రవరం గుండా వెళ్లే భక్తుల కోసం భద్రత దృష్ట్యా తాత్కాలిక విశ్రాంతి షెల్టర్లు, త్రాగునీరు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్ సేఫ్టీ మొబైల్స్ హైవే మొబైల్స్ వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు.జిల్లా పరిధిలో ఏడీబీ రోడ్ కలవచర్ల జంక్షన్, గామన్ బ్రిడ్జి ప్రవేశంలోని జీరో పాయింట్, కొవ్వూరు టోల్‌గేట్, దేవరపల్లి డైమండ్ జంక్షన్, అనంతపల్లి టోల్‌గేట్‌ల వద్ద ఏర్పాటు చేసిన విశ్రాంతి షెల్టర్లను భక్తులు వినియోగించుకోవాలని కోరారు. జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



కొవ్వూరులో ఏర్పాటు చేసిన షెల్టర్

కలెక్టర్ దసరా శుభాకాంక్షలు



రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11 : జిల్లా ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని నవరాత్రులు ప్రతి ఇంటి వద్ద భక్తి శ్రద్ధలతో కొలుస్తారన్నారు. శక్తికి,ధైర్యానికి ప్రతీక అయిన అమ్మవారి అవతారాల నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. స్త్రీకి సమానా వకాశాలు కల్పించేందుకు ముందడుగు వేయాలని కోరారు.

ఫుల్..కిక్!



- పోటెత్తిన దరఖాస్తుదారులు
- తూర్పుగోదావరి లక్ష్యం 3750
- వచ్చినవి 4382 దరఖాస్తులు
- డిపాజిట్ రూ.87.64 కోట్లు
- రాష్ట్రంలో జిల్లాకు 3వ స్థానం
- 14న లాటరీ.. 15 నుంచి షాపులు

125 షాపులకు 4382 దరఖాస్తులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో మద్యం దరఖాస్తులు కిక్కిచ్చాయి. కొత్త మద్యం షాపులకు ప్రభుత్వం ఈనెల 1 నుంచి 11 వరకూ దరఖాస్తులు స్వీకరి ంచింది.అయితే వారం రోజులు నీరసంగా సాగడంతో అధికా రులు ఆందోళన చెందారు.కానీ చివరి రెండు రోజులు జోరందుకున్నాయి.చివరి రోజు అయిన శుక్రవారం ఏకంగా 850 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని మండలాలను యూనిట్‌గా తీసుకొని 125 షాపులను నోటిపై చేశారు. 3750 దరఖాస్తులను లక్ష్యంగా అంచనా వేయగా 4,382 మంది దరఖాస్తు చేసుకున్నారు.అంటే జిల్లా నుంచి దరఖాస్తు రుసుం ద్వారా సర్కారు ఖజానాకు రూ.87.64 కోట్లు జమయ్యాయి. రాష్ట్రంలో మన జిల్లా 3వ స్థానంలో నిలిచింది. 14వ తేదీన లాటరీ తీయనున్నారు.15వ తేదీ నుంచి ప్రైవేటు షాపులు తెరుచుకుంటాయి.

ఒక్కో షాపునకు 35 మంది

జిల్లాలోని మండలాలను యూనిట్లుగా తీసుకొని 125 మద్యం షాపులను నోటిపై చేశారు. వీటికి 4382 దరఖాస్తులు అందాయి. అంటే సరాసరిన ఒక్కో షాపునకు 35 మంది పోటీ పడుతున్నారు. దీంతో లాటరీలో ఎవరికి షాపు దక్కుతుందో అనే టెన్షన్ ఎక్కువైంది. ఒకవేళ షాపు రాకపోతే దరఖాస్తు రుసుం రూ.2లక్షలు వదులుకోవాల్సిందే.ఈ సారి కొత్తవారు ఎక్కువ మంది దరఖాస్తులు సమర్పించినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా ఐదేళ్ల కిందట వ్యాపారంలో ఉన్నవారు రంగంలోకి దిగినట్టు కనిపిస్తోంది.వాస్తవానికి జిల్లాలో దాదాపు 25 బార్లు ఉన్నాయి.వీళ్లు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ఉంటారు. దరఖాస్తుల్లో జిల్లాలోని నిడదవోలు ఎక్సయిజ్ స్టేషను మొదటి స్థానంలో నిలిచింది.గోపాలపురం మండలంలో 3 షాపులకు అత్యధికంగా 187 మంది పోటీలో ఉండగా.. అనపర్తిలో 6 షాపులకు అత్యల్పంగా 99 మంది బరిలో ఉన్నారు.

దరఖాస్తుదారులకు బెదిరింపులు..

రాజమహేంద్రవరం సౌత్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి రాజానగరం మండలానికి చెందిన వారు కొంత మంది దరఖాస్తు చేయడానికి రాగా అప్పటికే అక్కడ ఉన్న ఓ లిక్కర్ వ్యాపారి వాళ్లను బెదిరించారు. కేవలం ఒక్క దరఖాస్తుకైనా అనుమ తివ్వమని కోరగా ఒక్క దరఖాస్తుకు మాత్రమే అనుమతిచ్చారు. ఇలా చాలా చోట్ల జరిగినట్టు సమాచారం. కడియంలో ఒక షాపునకు అత్యధికంగా 38 దరఖాస్తులు వచ్చాయి. రాజమహేంద్రవరం అర్బన్‌లో ఒక షాపునకు 18, మరొక షాపునకు 19 అత్య ల్పంగా దరఖాస్తులు అందాయి.

దరఖాస్తులు వచ్చాయిలా..

నియోజకవర్గం	నోటిఫై	దరఖాస్తులు	సరాసరి
రాజానగరం	13	442	34.00
రాజమమండ్రి సిటీ	28	618	22.07
రాజమండ్రి రూరల్	17	564	33.17
నిడదవోలు	19	837	44.05
కొవ్వూరు	16	715	44.62
అనపర్తి	13	239	18.38
జగ్గంపేట(గోకవరం)	05	142	28.40
గోపాలపురం	14	765	54.64

● ఏ మండలంలో ఎన్ని

మండలం	నోటిఫై	దరఖాస్తులు	సరాసరి
రాజానగరం	7	188	26.90
సీతానగరం	2	106	53.00
కోరుకొండ	4	148	37.00
రాజమండ్రి సిటీ	28	618	22.10
రాజమండ్రి రూరల్	11	349	31.70
కడియం	6	215	35.80
నిడదవోలు	9	380	42.20
పెరవలి	5	250	50.00
ఉండ్రాజవరం	5	207	41.40
కొవ్వూరు	8	340	42.50
చాగల్లు	4	192	48.00
తాళ్లపూడి	4	182	45.50
అనపర్తి	6	99	16.50
రంగంపేట	2	53	26.50
బిక్కవోలు	5	87	17.40
గోకవరం	5	142	28.40
గోపాలపురం	3	187	62.30
నల్లజర్ల	6	298	49.70
దేవరపల్లి	5	280	56.00
మొత్తం	125	4382	34.60



రాజమహేంద్రవరం స్టేషన్‌లో ఎక్సయిజ్‌దారుల క్యూ

గోపాలపురం నియోజకవర్గం టాప్..

నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే గోపాలపురం నియోజ కవర్గం టాప్‌లో ఉంది.ఇక్కడ 14 షాపులను నోటిపై చేయగా 765 మంది పోటీపడుతున్నారు.ఒక్కో షాపునకు 54.64 దరఖాస్తులు అందాయి.అనపర్తి చివరిస్థానంలో ఉంది. ఈ నియోజకవర్గంలో 13 షాపులకు 239 మంది దరఖాస్తు చేశారు. ఒక్కో షాపునకు సరాసరిన 18.38 దరఖాస్తులు అందాయి. రాజమహేంద్రవరం నియోజకవర్గంలో 28కి 618 దరఖాస్తులు రావడం విస్మయానికి గురిచేస్తోంది. జిల్లా కేంద్రంలో ఒక్కో షాపునకు సరాసరిన 22 మంది పోటీదారులు మాత్రమే ఉన్నారు. దీనికి సిండికేట్ మహిమే కారణంగా కనిపిస్తోంది. సిటీలో టీడీపీ,జనసేన నుంచి ఓ నలుగురు నాయకులు మద్యం షాపులపై కన్నేశారు. ఈ విషయం పైకి తెలిసి మొట్టికాయలు వేయడంతో వాళ్లను మార్చివేసి మరో ఆరుగురిని రంగంలోకి దించి ఏమార్చారు.రూరల్‌లో 8 మంది కలిసి వాని పరీక్షించు కుంటున్నారు.ఈ క్రమంలో సిటీ,రూరల్‌లో అప్లికేషన్లు అనుకు న్నంత సంఖ్యలో రాలేదని తెలుస్తోంది.అన పర్తి నియోజకవర్గం లో ఇదే పరిస్థితి నెలకొంది. ఒక్కో షాపునకు కేవలం 18 దరఖాస్తులు రావడం చర్చనీయాంశమైంది.మండలాన్ని యూనిట్‌గా నిర్ణయించడంతో ఆ మండలంలో ఎక్కడైనా షాపు ఏర్పాటు చేసుకొనే వెసులుబాటు ఉంది. దీంతో షాపులన్నీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తలెత్తుతాయి.

14 ఓపెన్ రీచ్‌లకు అనుమతి

రాజమహేంద్రవరం , అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి : జిల్లా పరిధిలో 14 ఓపెన్ రీచ్‌లకు శుక్రవారం అనుమతిచ్చారు. ఇటీవల టెండర్లు పిలిచిన 17 ఓపెన్ రీచ్‌లకు 145 దరఖాస్తులు అందాయి.వీటిలో 14 ఓపెన్ రీచ్‌లను ఖరారు చేశారు. పెరవలి మండ లం ముక్కామల/2, కాకరపర్రు-1 ర్యాంపులకు దరఖాస్తులు వచ్చినప్పటికీ బిడ్ దాఖలు చేయని కారణంగా ఆ దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోలేదు. ఇక తూర్పు పశ్చిమగోదావరి రెండు జిల్లాల సరిహద్దుల వివాదం కారణంగా మల్లేశ్వరం ర్యాంపును కూడా ఆపారు. ఈ నెల 16వ తేదీ నుంచి ఓపెన్ రీచ్‌లు తెరుచుకోనున్నాయి. ప్రస్తుతం ఇసుక కొరత ప్రజలను పీడిస్తోంది. డీసిల్టేషన్ ర్యాంపుల నిండా ఇసుక దర్శనమిస్తున్నా ఎవరికీ ఇసుక అందడం లేదు. గాయత్రి ర్యాంపులో కావాల్సినంత ఇసుక ఉన్నప్పటికీ ఒక ర్యాంపు నుంచి కాకినాడ ప్రాంతంలో బల్క్ ఆర్డర్లకు వెళుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న 24 గంటల్లో ఇసుక సరఫరా అవుతుందని అధికారులు చెబుతున్నా ఎక్కడా అమలు కావడంలేదు.ఓపెన్ ర్యాంపులు రావడంతో ఇసుక కొరత తీరే అవకాశం ఉంది.




18న విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కల్లకాంపౌండ్
-1995-
PRAVEEN JETTI
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU) , Smt PITLA VIJAYA LAKSHMI
SUCHIN CINEMAS LLP


A FILM BY KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
IN THEATERS OCTOBER 18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
ఈక్షణం
THE OBSERVER IS OBSERVED


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH
దసరా శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY RAMESH CHEPPALA
PRODUCED BY VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE OCTOBER 25 IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


K.A.PRODUCTIONS
దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAM


SVM
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA MURALI KRISHNA CHINTALAPATI PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (BE)


దసరా శుభాకాంక్షలు
హంతకుడు
THE DESTROYER
RAJ BALLURI


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA
RELEASE BY
SRI
TIRUMALA
TIRUPATI
VENKATESWARA
FILMS
MACHO STAR
GOPICHAND
IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS
TELUGU

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం





ఛలో ఢిల్లీ పోస్టర్‌ను విడుదల చేస్తున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి

16న 'ఛలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: ఈ నెల 16న చేపట్టనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానికంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం విఫలమైందని, దీనిని నిరసిస్తూ ఈనెల 16న ఢిల్లీలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నౌకరీ దేవో నిషానహి పేరుతో చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఛలో ఢిల్లీని విజయంతం చేయాలని బాబి అన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మూరి విజయ్, మరీదు వెంకటసుధీర్, మేడబోయిన రమేష్ సీదిరి గురుమూర్తి, కుప్పల యువకిషోర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : నల్లమిల్లి

అనపర్తి, అక్టోబరు 11: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రామవరం, మహేంద్రవాడ గ్రామాల్లో రూ.43 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.14 కోట్ల నిధులు మంజూరయ్యాయని, రాబోయే ఐదేళ్లలో మరిన్ని రోడ్లు నిర్మిస్తామన్నారు. మౌలిక సదుపాయల కల్పనలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో సిరసపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకరరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, తేనెల శ్రీనివాస్, గిరిడా గంగాభవాని, కర్రి బులిరెడ్డి పాల్గొన్నారు.



మహేంద్రవాడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి









విద్యార్థుల కుంచెతో దుర్గమ్మ రూపాలు



అనపర్తి, అక్టోబరు 11: విజయ దశమి సందర్భంగా అనపర్తిలోని శ్రీసత్య డ్రాయింగ్ అకాడమీ విద్యార్థులు వాటర్ కలర్స్ ఉపయోగించి రూపొందించిన కనకదుర్గమ్మ చిత్రపటాలు ఆకట్టుకున్నాయి. వివిధ రూపాల్లో అమ్మవారిని అకాడమీ విద్యార్థులు పలువురు చిత్రీకరించారు. ఆయిల్ పాస్టల్స్, వాటర్ కలర్స్, పెన్సిల్స్ ఉపయోగించి రూపొందించిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. రెండు రోజులుగా అమ్మవారి చిత్రపటాలను రూపొందించినట్టు వారు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

కొవ్వూరు, అక్టోబరు 11: ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒక వృద్ధురాలు మృతి చెందినట్లు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఎస్ఐ కె.జగన్మోహనరావు తెలిపారు. నెల్లూరుజిల్లా ఇందుకూరుపేటకు చెందిన పులి కాటయ్య అతని భార్యలు అనంతమ్మ (73), సుబ్బమ్మలు కొంతకాలం క్రితం కొవ్వూరు వచ్చేశారు. ఫినాయిల్ అమ్ముకుంటూ కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జి టోల్‌గేటు వద్ద నివాసం ఉంటున్నారు. కొంత కాలం క్రితం కాటయ్య మృతి చెందాడు. శుక్రవారం అనంతమ్మ(73) రాజమహేంద్రవరం ఆసుపత్రికి వెళ్లడానికి టోల్‌గేటు సెంటర్‌లో రోడ్డు ప్రక్క నిల్చుంది. నిడదవోలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాజమహేంద్రవరం నుంచి నిడదవోలు వెళుతూ టోల్‌గేటు వద్ద నిల్చున్న అనంతమ్మను ఢీకొట్టగా తీవ్రంగా గాయపడింది. సమాచారం తెలిసిన వెంటనే కొవ్వూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన అనంతమ్మను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతురాలికి వరుసకు చెల్లెలు అయిన సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు ఎస్ఐ జగన్మోహనరావు తెలిపారు.









లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో బేడా ఉత్సవం



నరసన్న ఆలయం వద్ద బేడా ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కోరుకొండ, అక్టోబరు 11: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ముఖ మండపంలో శుక్రవారం సాయంత్రం లక్ష్మీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ అనువంశక ధర్మకర్త పరాసర రంగరాజ భట్టర్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు అమ్మవారి బేడా ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పల్లకిలో ఆశీనులను చేసి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఉత్సవాన్ని కటకం అన్నపూర్ణాచలం, ప్రసాద్ సీతాదేవి దంపతులు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా విజయ దశమి సందర్భంగా శనివారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి సమక్షంలో దేవుని కోనేటి వద్ద సెమీ పూజ చేసి, సెమీ వృక్షంపై ధనుర్బాణాలు వేసే కార్యక్రమం జరుగుతుందని రంగరాజ భట్టర్ తెలిపారు.

భవానీ మాలధారులకు భిక్ష



భవానీ మాలధారులకు భిక్ష నిర్వహిస్తున్న కంబాల శ్రీనివాసరావు

గోకవరం, అక్టోబరు 11: భవానీ మాలధారులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం భిక్ష కార్యక్రమం జరిగింది. తంటికొండ రోడ్డులోని సీఎండీ కేఎస్‌పీవీ లేఅవుట్ వద్ద నిర్వ హించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవానీ భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. వీరందరికీ శ్రీనివాసరావు స్వయంగా ప్రసాదాలను వడ్డించారు. కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనగోటి బాపన్నదొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాథశర్మ పాల్గొన్నారు.

జగన్నపాలంలో ఉచిత వైద్య శిబిరం

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: రంపచోడవరం పరిధిలోని జగన్నపాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం రాజమహేంద్రవరానికి చెందిన టీడీపీ హెల్త్ విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఇన్‌చార్జి కందుల సాయిబాబు సారథ్యంలో జీఎస్‌ఆర్ ఫౌండేషన్, ఎన్‌టీఆర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 250 మందికి ఉచిత వైద్యసేవలు అందించారు. ప్రజానీకానికి తమ వంతు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని రవిరామ్ కిరణ్ తెలిపారు.





మతం పేరుతో రాజకీయాలా!

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు


సమావేశంలో మాట్లాడుతున్న మధు

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 11: నేడు కొందరు పాలకులు మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, దీన్ని సీపీఐ చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో ఆయిల్, క్లాత్, ఆర్టీసీ సెక్షన్ల శాఖా సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధు మాట్లాడుతూ మతోన్మాదం అభివృద్ధి నిరోధకుల సృష్టి వారి నినాదమన్నారు. అది దేశ రాజకీయాల లౌకిక స్వభావాన్ని తునాతునకలు చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో, లౌకిక వాదాన్ని పరిరక్షించడంలో సీపీఐ శ్రేణులు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో జట్ల సంఘం అధ్యక్షుడు కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తిగా ఎదగాలి

- అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి
- భేటీ బచావో-భేటీ పడావో పోస్టర్ ఆవిష్కరణ



బాలికల దినోత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

రాజానగరం, అక్టోబరు 11: బాలికలు భవిష్యత్తులో మహిళా శక్తిగా ఎదగాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆకాంక్షించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో స్థానిక సర్పంచ్ కుందేటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విజయదశమి పర్వదినాన అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ఆడ పిల్లల రక్షణ ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలికలకు సమాన హక్కులున్నాయని వాటిని పరిరక్షించే విషయంలో తల్లిదండ్రులు వివక్ష లేకుండా వ్యవహరించాలన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారి కె.విజయకుమారి మాట్లాడుతూ బంగారు కొండ ప్లస్ కార్యక్రమం ద్వారా బాలికలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం, వయస్సుకు తగిన బరువు, ఎత్తు, బలహీనంగా ఉన్న వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తూ, పాఠశాలకు పంపించకపోతే అది నేరంగా పరిగణించే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా బేటీ బచావో-బేటి పడావో పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్థానిక జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు కరెంట్ సదుపాయం కల్పించాలని కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, ఐసీడీ ఎస్‌సీడీపీవో టి.నాగమణి, తహశీల్దార్ లక్ష్మీలావణ్య, ఎంఈవో జ్యోతి ప్రసాద్, సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్, నాయకులు గణపతిరావు, శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇస్-సానిటరీ లెట్రిన్ లేని జిల్లాగా తూర్పుగోదావరి

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు(ఇస్-శానిటరీ లెట్రిన్) లేని జిల్లాగా ప్రకటించినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 300 గ్రామ పంచాయతీలు, రాజమహేంద్రవరం కార్పొరేషన్, కొవ్వూరు, నిడదవోలు మునిసిపాలిటీల పరిధిలో సర్వే నిర్వహించినట్టు చెప్పారు. ఈ సర్వేలో జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ ఎవ్వరూ లేరని, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేవని జిల్లా పంచాయతీ కార్యాలయం, కార్పొరేషన్, మునిసిపల్ కార్యాలయాల నుంచి నివేదికలు అందాయన్నారు. వాటి ఆధారంగా మాన్యువల్ స్కావెంజర్స్ ఫ్రీ, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేని జిల్లాగా ప్రకటించినట్టు చెప్పారు. ఈ విషయమై ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 24లోపు సంబంధిత మునిసిపాలిటీ/మండల పరిషత్ అధికారుల ద్వారా మీ వివరాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత కార్యాలయం, రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

కరుణించమ్మా..కాపాడమ్మా..

- మహిషాసురమర్దినిగా బాలాత్రిపుర సుందరీదేవి
- 108 మంది దంపతుల కుంకుమ పూజలు
- భక్తులతో కిక్కిరిసిన దేవిచౌక్
- దర్శించుకున్న ఎమ్మెల్యే బత్తుల దంపతులు

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: రాజమహేంద్రవరం దేవిచౌక్‌లో శ్రీబాలాత్రిపుర సుందరీదేవి దసరా మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ నెల 3న ప్రారంభమైన ఉత్సవాలను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహిస్తోంది. శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఉదయం 108 మంది దంపతులు అమ్మవారికి కుంకుమ పూజలు చేసారు. రాత్రి భారీ విద్యుత్ దీపాలంకరణ సెట్టింగ్‌లు, ఆలయ గోపుర సెట్టింగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేవిచౌక్ పరిసరప్రాంతాలు భక్తులతో కిక్కిరిసాయి. రాత్రి 10గంటల నుంచి బాలనాగమ్మ నాటకం, శ్రీకృష్ణ తులాభారం, గయోపాఖ్యానం నాటకరత్నాల ప్రదర్శన తెల్లవార్లు జరిగాయి. కాగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పెద్దలు, అర్చకులు వారిని సాంప్రదాయబద్ధంగా స్వాగతించారు.


గద్దెలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే నెహ్రూ

మహిషాసుర మర్దినిగా గద్దెలో అమ్మవారు

గోకవరం, అక్టోబరు 11: గోకవరంలోని వీరభద్రుడి గద్దెలో వేంచేసియున్న కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. తొమ్మిదో రోజైన శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘ మహిళలు పసుపు కొమ్ములు, పసుపు, కుంకుమలతో అలంకరించి పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు చేపట్టారు. అమ్మవారికి పలువురు భక్తులు వెండిని బహూకరించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో 800గ్రాముల వెండి కుందెలకు పూజలు చేసి అందజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గద్దెలో అమ్మవారిని, దేవిచౌక్ సెంటర్‌లో కనకదుర్గమ్మను దర్శించుకొని పూజలు చేశారు. దేవిచౌక్ ఆలయ నిర్వహకులు ఆయనను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రటాన్ని, ప్రసాదాలను అందించారు.

ముత్యాలమ్మకు ఎమ్మెల్యే బత్తుల పూజలు

సీతానగరం, అక్టోబరు 11: చీపురుపల్లిలోని ముత్యాలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గోపిశెట్టి బంగార్రాజు ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజ చేపట్టారు. కార్యక్రమంలో ఓపిశెట్టి అనంత నాగసత్యవతి, గోపశెట్టి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.


రాజమహేంద్రవరం దేవీచౌక్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల కుటుంబీకులు


దేవీచౌక్‌లో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


బిక్కవోలులో శ్రీరాజరాజేశ్వరి

గాయత్రిదేవిగా శ్రీరాజరాజేశ్వరి

బిక్కవోలు, అక్టోబరు 11: బిక్కవోలులోని జువ్వల దొడ్డిలో వున్న శ్రీరాజరాజేశ్వరి పీఠంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు గాయత్రిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ అవతారంలో అమ్మవార్ని పూజించడం వల్ల మహాశక్తి కలుగునని పీఠాధిపతి దేవరబోట్ల ప్రభాకరశర్మ తెలిపారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు


కాతేరులో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న మహిళలు

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 11: కాతేరు శ్రీదేవినగర్ బీసీ కాలనీలో శ్రీ విజయదుర్గాదేవి ఆలయం వద్ద గోపూజ, తులసి పూజ, సరస్వతీ పూజ, లలితా సహస్ర పారాయణం, బుర్ర కథ, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బలగం కిరణ్, ఉప్పాడి సూరిబాబు, పెండ్యాల నాగబాబు, మల్లువలస రాంబాబు, యానాపు మధు, బందరు అప్పారావు,బి.లక్ష్మి పాల్గొన్నారు.

విజయదుర్గమ్మ ఆలయ ప్రారంభోత్సవం


ఆలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

ధవళేశ్వరం, అక్టోబరు 11: స్థానిక ఎర్రకొండ నేతాజీనగర్‌లోని విజయదుర్గమ్మ ఆలయాన్ని టీడీపీ నాయకుడు సావాడ శ్రీనివాసరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి చేశారు. రూపుమారిన ఈ ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ నాయకులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. స్థానికులు రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్ని వాసుదేవరావు, మచ్చేటి ప్రసాద్, పండూరి అప్పారావు, పిన్నంటి ఏకబాబు, సావాడ శ్రీనివాసరెడ్డి, గుర్రాల వెంకట్రావు, బి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మొబైల్ భోజనానికి ఐదేళ్లు

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: రాజమహేంద్రవరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఉచిత మొబైల్ భోజనాల పంపిణీ ప్రారంభించి శనివారానికి ఐదేళ్లు పూర్తవుతుందని నిర్వాహకుడు గుబ్బల రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పుష్కరాలరేవు వద్ద శనివారం నిరాశ్రయులు, పేదలకు భోజనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ ఐదేళ్లలో 16,722 మంది వలంటీర్లు సహకారం అందించారని, రాజమహేంద్రవరం చరిత్రలో తొలిసారిగా తమ సంస్థ ద్వారా పుష్కర ఘాట్, ప్రభుత్వాసుపత్రి వద్ద మొబైల్ వాహనం ద్వారా ఉచిత భోజన పంపిణీ నిరాటకంగా చేస్తున్నామన్నారు. ఇప్పటికి 1460 రోజులు పూర్తిచేశామన్నారు.

పందలపాకలో యువకుడి ఆత్మహత్య



బిక్కవోలు, అక్టోబరు 11: పందలపాక గ్రామంలో శుక్రవారం అవలరెడ్డి మనోహర్(27) ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ వివరాల ప్రకారం.. మనోహర్ మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తూ దసరా సెలవుల నిమిత్తం శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చాడు. ఆపై తల్లి దుర్గ పక్కింటికి వెళ్లడంతో మనోహర్ తలుపులు మూసేసి ఉరి వేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నమ్మించాడు.. వంచించాడు

నల్లజర్ల, అక్టోబరు 11: ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. ఆపై పెళ్ళి చేసుకుంటానని నమ్మించి గర్భం దాల్చాక యువతిని మోసం చేసిన యువకుడిపై నల్లజర్ల పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతపల్లి గ్రామానికి చెందిన యువతి సోదరుడి ఇంటికి, అదే గ్రామానికి చెందిన పెనుమాక సురేష్ తరచూ పనిమీద వస్తూ ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ప్రేమ పేరుతో పెళ్ళి చేసుకుంటానని శారీరకంగా దగ్గరయ్యాడు. దీంతో గతనెల 29న ఆమెకు కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. వైద్యులు పరీక్షించి గర్భవతి అయినట్టు నిర్ధారించారు. దీనికి కారకుడైన సురేష్‌కు ఈ విషయం చెప్పడంతో ఎదురు తిరిగాడు. దీనిపై గురువారం రాత్రి నల్లజర్ల పోలీసులకు యువతి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సీఐ ఈ ఘటనపై విచారించి కేసు నమోదు చేసి యువకుడిని అరెస్ట్ చేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

WANTED

RJY ఇన్నీసుపేట, బజాజ్ ఎలక్ట్రానిక్స్ వెనుక వీధిలో విష్ణు గ్రాండ్ లాడ్జినందు పనిచేయుటకు మేనేజర్స్ (12వేలు) రూమ్ బాయ్స్ (10వేలు) కావలెను 12గం. డ్యూటీ హిందీ, ఇంగ్లీషు వచ్చిన రిటైర్ అయిన వారికి ప్రాధాన్యత. సెల్: 6301888843.
AJD:199706

వధువు కావలెను

మాల క్రిష్టియన్ సెకండ్ మ్యారేజ్ గవర్నమెంట్ ఎంప్లాయ్ రిటైర్మెంట్ వయస్సు 60సం.లు ఎత్తు 5/6 ఏబాధ్యత లేకుండా వరుడికి వధువు కావలెను. సెల్: 7794911019
AJD:

4 Lines CLASSIFIED Rs.230/- Only

ఆంధ్రజ్యోతి కి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నర్సరీ రైతులకు నాయకులకు, అధికారులకు దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు — పుల్లా సత్యనారాయణ (చంటియ్య) గారు — SRI SATYADEVA NURSERY — పుల్లా సత్యనారాయణ (చంటియ్య) & సన్స్, పుల్లా పెద్ద సత్యనారాయణ, కడియపులంక - 533 126. సెల్: 94402 89271, 93940 89271, 93460 81444, 99488 98444. Website: www.satyadevanursery.com, www.sdnursery.in Email: srisatyadevanursery@gmail.com, pulla.sm@gmail.com

ఆంధ్రజ్యోతి కి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — ఆంధ్రజ్యోతి దినపత్రిక 21 వసంతాలు పూర్తి చేసుకొని 22వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా ఇవే మా శుభాకాంక్షలు — చిట్టూరి సూరిబాబు — వెంకటేశ్వర నగర్, వెంకట శ్రీసాయి నగర్ — గోకవరం, సెల్: 9652381118, 9440318018

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — ది నందరాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, నెం.బి.1160, నందరాడ, రాజానగరం మండలం — త్రిపుర టి. కృష్ణవేణి, అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జ్; బి. సూర్యచంద్రశేఖర్ C.E.O 9502227144 — శ్రీ రామకృష్ణ విశాల వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, నెం.డి.1185, కానవరం, రాజానగరం మండలం — ఎ.ఆర్. శివకుమార్, అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జ్; ఎస్. దుర్గారావు C.E.O 8498810777 — శ్రీ హరేరామా విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్, నెం.డి.1207, దివాన్‌చెరువు, రాజానగరం మండలం — యు. లక్ష్మి, అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జ్; జె.త్రిమూర్తులు C.E.O 9866429070

దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు — ఆకుల శ్రీధర్, రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కన్వీనర్, భారతీయ జనతా పార్టీ, సెల్: 97059 68888

40వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — Since 1985 — హేమమెడికల్ & జనరల్ స్టోర్స్ — బి. లక్ష్మీనరసింహారావు & బ్రదర్స్, ఫోన్: 0883-2422673, 9030842357

JRB బ్యాంకర్స్ & జ్యూయలర్స్ — జెట్టి రాంబాబు — BIS హాల్‌మార్క్ 91.6 — LIFE TIME WARRANTY - LIFE TIME EXCHANGE - LIFE TIME BUYBACK

కార్తీక్ ఏజన్సీస్ — BOSCH, MITSUBISHI ELECTRIC — BIG SALE 35% OFF — AC, వాషింగ్ మిషన్, LED TV, క్రెడిట్ కార్డుపై 7500/- వరకు డిస్కౌంట్ మరియు బజాజ్, HDB, ఫైనాన్స్ ద్వారా డౌన్ పేమెంట్ UP to 10% క్యాష్ బ్యాక్ — రాజమండ్రి సెల్: 9133940140, 9348481002 — బ్రాంచ్: కంకటలవారి వీధి టి. నగర్, రాజమండ్రి — బ్రాంచ్: OGENERAL ఎక్స్‌క్లూజివ్ షోరూమ్, జె.ఎన్. రోడ్ రాజమండ్రి సెల్: 7799751002

విజయదశమి శుభాకాంక్షలు — చెక్కపల్లి మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్, కడియపుసావరం, కడియం(మం)

ఆంధ్రజ్యోతికి 21వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — "మేలుకో వినియోగదారుడా మేలుకో" — గాట్టిముక్కల అనంతరావు — సభ్యులు: రాష్ట్ర విజిలెన్స్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం; జిల్లా వినియోగదారుల రక్షణ మండలి మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానం - లోవ, కాకినాడ జిల్లా — తూర్పు కనుమలల్లో కొలువై మహిమలు విరజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానం లో ఆలయ పునఃనిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ బృహత్తర కార్యక్రమంలో భక్తులు విరివిరిగా విరాళాలు అందజేసి ఆలయ నిర్మాణ పనుల్లో భాగస్వాములై తలుపులమ్మ అమ్మ వారి కృపకు పాత్రులు కండి.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ — దానవాయిపేట బ్రాంచ్, రాజమండ్రి. ఫోన్: 0883-2461616 — APPENDIX IV [RULE 8(1)] — స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) — తేది: 11-10-2024, రాజమండ్రి — అధీకృత అధికారి, దానవాయిపేట బ్రాంచ్

కెనరా బ్యాంక్ Canara Bank — ఏఆర్ఎమ్ బ్రాంచ్ (13591) — ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు — తేది: 11.10.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

తూర్పుగోదావరి

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



నల్లజర్ల, అక్టోబరు 11: మండలంలోని ఎర్ర కాల్వ నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. మొన్నటి వరకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మాఫియా నేరుగా లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. పగలు ట్రాక్టర్లలో కాల్వ నుంచి ఇసుక డంపింగ్ చేసి రాత్రి సమయంలో లారీల్లో దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇటీవల సుభద్రపాలెం ఇటుకబట్టీల వద్ద డంపింగ్ చేసిన ఇసుకను లారీలో తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. పోతవరంలో కూడా లారీలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో పోతవరం, సుభద్రపాలెం, అనంతపల్లి, కవులూరు, నభీపేట నుంచి 50 లారీలకు పైగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం. అధికారులు ఎర్రకాల్వ నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎర్రకాల్వలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేకున్నా తవ్వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.














మన్యంలో 18 షాపులకు 638 దరఖాస్తులు

అల్లూరి జిల్లాలో అత్యధికంగా ఇక్కడి నుంచే రూ.12.76 కోట్ల ఆదాయం

రంపచోడవరం, అక్టోబరు 11: రంప మన్యంలోని 18 మద్యం షాపులకు శుక్రవారం సాయంత్రం గడువు ముగిసేసరికి 638 దరఖాస్తులు దాఖలయ్యాయి. అల్లూరి జిల్లాలోని మొత్తం 40షాపులకు 1123 దరఖా స్తుల ద్వారా రూ.22.46 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. ఇందులో ఒక్క రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని 18షాపులకు దాఖలైన 638 దరఖాస్తుల ద్వారా రూ.12.76 కోట్ల ఆదాయం వచ్చింది. వీటిలో అత్యధికంగా ఎటపాకలోని షాపు నెం.36 కోసం 69 దరఖాస్తులు, షాపు నెం.37 కోసం 64 దరఖాస్తులు దాఖలయ్యాయి. తర్వాత స్థానంలో కూనవరంలోని ఒకేఒక్క షాపునకు 61 దరఖాస్తులు, మారేడుమిల్లిలోని ఒకేఒక్క షాపుకోసం 46దరఖాస్తులు దాఖలయ్యాయి. ఇక చింతూరులోని మూడు షాపులకు 126 దరఖాస్తులు, రంపచోడవరంలోని రెండు షాపులకు 82 దరఖాస్తులు, వి.ఆర్.పురంలోని రెండుషాపులకు 77 దరఖాస్తులు, రాజవొమ్మంగిలోని




రెండు షాపులకు 34 దరఖాస్తులు, గంగవరంలోని ఒక షాపునకు 22, అడ్డతీగలలోని రెండు షాపులకు 34 దరఖాస్తులు, దేవీపట్నంలోని ఒక షాపునకు 21 దరఖాస్తులు, వై.రామవరంలోని ఒక షాపునకు 12 దరఖాస్తులు దాఖలయ్యాయి.



మృత్యుంజయ విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

మృత్యుంజయ విగ్రహ ప్రతిష్ఠ

రాజానగరం, అక్టోబరు 11: మండలంలో చక్రద్వారబంధం దేవిచౌక్ ప్రాంగణంలో మహామృత్యుంజయ, ఆంజనేయస్వామి, గరుత్మంతు విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన నల్లమిల్లి వీరభద్రరావు, భవానీ దంపతుల చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దుర్గాదేవికి ఘనంగా పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మోతుగూడెం, అక్టోబరు 11: పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఏపీ జెన్కో లోయర్ సీలేరు పొల్లూరు జల విద్యుత్ కేంద్రం సివిల్ సెక్షన్, పొల్లూరు సివిల్ సెక్షన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ప్రధానార్చకుడు కుమారస్వామి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలు సివిల్ ఏడీఈ కొండ బాబు, ఏఈ పవన్ ఫ్లోర్మాన్లు, జాజుల రత్నాకర్‌కుమార్, ప్లాంట్ అటెండర్ గోవిందరాజు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ చెన్నకేశవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వరప్రసాద్ పూజలు నిర్వహించారు. అనంతరం పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న సివిల్ సెక్షన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సివిల్ సెక్షన్ వారు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఇంజనీర్స్, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దు



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

దేవీపట్నం, అక్టోబరు 11: మండలంలోని ఇందుకూరు, శరభవరం గ్రామాల్లో శుక్రవారం రంపచోడవరం సీఐ, దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ పర్యటించారు. ఈసందర్భంగా వారు గ్రామస్తులకు గంజాయి, సైబర్ మోసాలు, కల్తీ మద్యం నివారణపై అవగాహన కల్పించారు. అటవీ, వ్యవసాయ పొలాల్లో అక్రమంగా విద్యుత్ తీగలు తగిలి జంతువులను చంపడంవల్ల కలిగే పరిణామాలను వివరించారు. రోడ్డు భద్రతా చర్యలపై వివరించారు.

విద్యుత్ కంచెలు ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు

మోతుగూడెం, అక్టోబరు 11: విద్యుత్ కంచెలు ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మోతుగూడెం ఎస్ఐ శివన్నారాయణ హెచ్చరించారు. చింతూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సుకుమామిడి గ్రామంలో శుక్రవారం ఎస్ఐ మాట్లాడుతూ అటవీ, వ్యవసాయ భూముల్లో విద్యుత్ కంచెలు ఏర్పాటుచేసి వన్యప్రాణాలను, మనుషుల ప్రాణాలకు హానీ కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుకుమామిడి గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూనవరం ఎస్ఐగా లతాశ్రీ



కూనవరం, అక్టోబరు 11: కూనవరం ఎస్ఐగా ఎల్.లతాశ్రీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శ్రీనివాస్ బదిలీపై వెళ్లడంతో ఈమె బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జడ్జి సునీత



రంపచోడవరం, అక్టోబరు 11: ఐ.పోలవరం గోవిందగిరి వేంకటేశ్వర స్వామివారిని జిల్లా జడ్జి గంధం సునీత కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దురాక్రమణ దాడులు నిలిపివేయాలి



సమావేశంలో పాల్గొన్న సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు

రంపచోడవరం, అక్టోబరు 11: పాలస్తీనా, లెబనాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దురాక్రమణ దాడులను వెంటనే నిలిపివేయాలని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం స్థానిక మార్క్స్-ఏంగిల్స్ భవనంలో సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కె.దూలయ్య మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయెల్, అమెరికా తదితర యూరప్ దేశాల మద్దతుతో పాలస్తీనా ప్రజలపై తీవ్రమైన దాడులు చేస్తూ ప్రజలను చంపేస్తున్నారన్నారు. దురాక్రమణదాడులను తక్షణమే నిలిపివేయాలన్నారు. డివిజన్ కార్యదర్శి పి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలు సాగిస్తున్న ప్రతిఘటన యుద్ధాన్ని ప్రపంచ వ్యాప్తంగా శాంతి కోరుకునే దేశాలు ఖండించాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కత్తుల బాలురెడ్డి, కంగల బాలుదొర, ఐవీరమణ, పీవోడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పి.అనసూయ, మడకం జోగమ్మ పాల్గొన్నారు.

వ్యాన్ బోల్తా.. వ్యక్తి మృతి

రంగంపేట, అక్టోబరు 11: విజయనగరం జిల్లా పార్వతీపురం సమీపంలో గురువారం తెల్లజామున సోలార్ ప్యానల్ సామగ్రి తీసుకెళ్లుతున్న వ్యాన్ బోల్తా పడి రంగంపేట మండలం సుభద్రంపేట గ్రామానికి చెందిన కొత్తపల్లి సతీష్(33) ఘటనా స్థలంలోనే మరణించాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శుక్రవారం రాత్రి రంగంపేట తీసుకొచ్చి సోలార్ ప్యానల్ కాంట్రాక్టర్ గుండుబిల్లి జమిని నష్టం పరిహారం చెల్లించాలని కుటుంబీకులు, గ్రామస్థులు ఆందోళన చేయగా రూ.2 లక్షల నష్టం పరిహారం ఇవ్వడానికి జమిని తరుపున ఒప్పుకున్నారు. అంతే కాకుండా కంపెనీ తరుపున కొంత పరిహారం, అలాగే ఇన్స్యూరెన్స్ ఇప్పిస్తామని ఒప్పుకోవడంతో సమస్య పరిష్కారమై గొడవ సద్దుమణిగింది.

పర్యావరణ పరిరక్షణకు సీడ్‌బాల్స్ అందజేత

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబర్ 11: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక కోటి సీడ్ బాల్స్(విత్తన బంతులు) చేయాలనే సంకల్పంలో భాగంగా వాసవీ క్లబ్ ద్వారా రాజమహేంద్రవరం అటవీ కార్యాలయంలో సుమారు 2.50 లక్షల సీడ్స్‌ను అధికారులకు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్, ఎంఆర్ఆర్ రమేష్, గవర్నర్ ప్రవీణ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో శిఖాకొల్లి కరుణకుమార్, బోడా సాయి సూర్యప్రకాష్, వీడీజీ బాలనాగు కాశీవిశ్వేశ్వరరావు, గ్రంధి సురేష్, కేశవరావు ప్రశాంత్, రాయవరపు నాగలక్ష్మి పాల్గొన్నారు.

దివ్యాంగుడికి వీల్ చైర్ బహూకరణ

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 11: మండలంలోని కొంతమూరు షన్ముఖ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నాగరాజు, సభ్యుల ఆధ్వర్యంలో భవానీపురానికి చెందిన సాయికుమార్ అనే దివ్యాంగుడికి వీల్‌ఛైర్‌ను శుక్రవారం బహూకరించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బాబు, భాస్కర్‌రాజు, వీర్రాజు, శమంతకమణి వీఆర్వో శంకరం, ఉమర్, లక్ష్మి పాల్గొన్నారు.

కీళ్లవాత బాధితురాలికి ఇంజక్షన్ల అందజేత



బాధితురాలికి ఇంజక్షన్లు అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: కీళ్ల వాతంతో బాధపడుతున్న చదవలవాడ మేరి(32)కి రూ.30 వేలు విలువ చేసే రెండు ఇంజక్షన్లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అందించారు. శుక్రవారం స్థానిక తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో జైన్ సేవా సమితి అందించిన రెండు ఇంక్షన్లను ఎమ్మెల్యే వాసు చేతుల మీదుగా అందజేశారు. జైన్ సేవా సమితిని అభినందించారు. ఆరోగ్య రాజమహేంద్రవరం నిర్మాణంలో దాతలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో అనూప్ జైన్, పి.అలివేలు, ప్రియ పొలిశెట్టి, కర్రి కాశి, మొకమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అస్సాగో పరిశ్రమను మూసే వరకు పోరాడుదాం : గుమ్మళ్లదొడ్డి గ్రామస్థులు

గోకవరం, అక్టోబరు 11: మండలంలోని గుమ్మళ్లదొడ్డి గ్రామ సమీపంలో నిర్మించిన అస్సాగో ఇథనాల్ పరిశ్రమను మూసే వరకు పోరాడదామని గ్రామస్థులు ఒక తాటిపైకి వచ్చారు. గ్రామంలోని రామాలయం వద్ద శుక్రవారం గ్రామస్థులు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. కాలుష్య కారకమైన పరిశ్రమను ఇక్కడ నుంచి తరిమే వరకు ప్రతిఒక్కరూ శ్రమిద్దామన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇచ్చిన 20 రోజుల గడువు వరకు వేచి చూసి, పరిశ్రమ నిర్వహణలో ఎటువంటి మార్పు కనబడకపోతే ఆందోళనను ఉధృతం చేద్దామని నిర్ణయించారు. అలాగే పరిశ్రమ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్, ఎస్పీ, తదితర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పలువురు సూచించారు. నిర్వాహకులు ఇచ్చిన గడువు ఈనెల 16వ తేదీతో ముగుస్తుందన్నారు.

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం

టీడీపీ రాష్ట్ర నాయకుడు జమాల్‌ఖాన్



విజేత జట్టుకు షీల్డ్‌ను అందజేస్తున్న జమాల్‌ఖాన్

ఎటపాక, అక్టోబరు11: క్రీడలు స్నేహపూర్వక వాతావరణంను పెంపొందిస్తామని, గెలుపు ఓటమిలను క్రీడాస్ఫూర్తిగా తీసుకోవాలని ఆయుర్వేదిక్ వైద్యుడు, టీడీపీ రాష్ట్ర నాయకుడు జామాల్‌ఖాన్ పేర్కొన్నారు. బొజ్జిగుప్ప గ్రామంలో గత వారంరోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ఫైనల్ పోటీలకు జమాల్‌ఖాన్‌ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఫైనల్‌లో గొమ్ముకొయగూడెం, కన్నాపురం జట్లు తలపడ్డాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లకు జమాల్‌ఖాన్ ట్రస్ట్ ద్వారా రూ.30 వేల నగదును అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మువ్వా శ్రీనివాస్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పాటి చలపతి, బాచినేని శ్రీకాంత్ పాల్గొన్నారు.

15 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

దేవీపట్నం, అక్టోబరు 11: మండలంలో లోతుపాలెం గ్రామంలో అక్రమంగా సారా తయారుచేస్తున్న బట్టీపై శుక్రవారం పోలీసులు దాడిచేశారు. ఈ దాడిలో 200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ షరీఫ్ తెలిపారు. ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

అధిక రాబడికి ఆశపడి.. సాఫ్ట్‌వేర్ ఇంజనీరు బలవన్మరణం!

రాజమహేంద్రవరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అనుమానాస్పద మృతిపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కాశీ విశ్వనాథ్ వివరాల ప్రకారం.. తారకరామానగర్‌కి చెందిన మల్లిన వీరవెంకట రవి(42) తన కుటుంబంతో హైదరాబాద్‌లోని లంగర్ హౌజ్‌లో నివాసం ఉంటున్నారు. అక్కడ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఆదాయం సరిపోకపోవడంతో షేర్ మార్కెట్‌లో కూడా పెట్టుబడి పెట్టేవారు. ఈ క్రమంలో నష్టాలు రావడంతో అధికంగా అప్పులు చేశారని ప్రాథమికంగా తెలిసిందని సీఐ వెల్లడించారు. అప్పులు తీర్చడానికి అత్తమామలు ఇచ్చిన ఒక ఎకరం పొలం అమ్మేశారు. కానీ ఇంకా అప్పులు పేరుకుపోయాయి. ఈ క్రమంలో ఇంట్లో గొడవలు మొదలయ్యాయి. దీంతో ఆయన మూడు రోజుల క్రితం రాజమహేంద్రవరంలోని తన తల్లి దగ్గరకు వచ్చాడు. శుక్రవారం ఉదయం చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. భార్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.











రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక

- వెంటనే అమల్లోకి వచ్చిన నియామకం
- రతన్ టాటా సవతి సోదరుడే నోయల్
- నలభై ఏళ్లకుపైగా టాటా గ్రూప్‌తో అనుబంధం



ముంబై: టాటా గ్రూప్‌లో వారసత్వ పగ్గాల బదిలీ ప్రశాంతంగా జరుగుతోంది. టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా (67) నియమితులయ్యారు. ముంబైలో శుక్రవారం జరిగిన టాటా ట్రస్ట్స్ ట్రస్టీల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ట్రస్టులకు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉంది. దాదాపు ఈ ట్రస్టులన్నిటిలో నోయల్ టాటా ఇప్పటికే ట్రస్టీగా ఉన్నారు. కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని టాటా ట్రస్ట్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 'రతన్ టాటా, టాటా గ్రూప్ వ్యవస్థాపకుల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఎదురు చూస్తున్నా' అంటూ ఈ ప్రకటన వెలువడిన వెంటనే నోయల్ టాటా ట్వీట్ చేశారు.

2012లోనే తెరపైకి పేరు

ప్రచారానికి దూరంగా ఉండే నోయల్ టాటా పేరు నిజానికి 2012లోనే రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ చైర్మన్‌గా తెరపైకి వచ్చింది. అయితే అప్పట్లో ఆయన తన బావమరిది సైరస్ మిస్త్రీకి ఈ పదవి కట్టబెట్టేందుకు వీలుగా ఆ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదంటారు. ఇప్పుడు రతన్ టాటా, సైరస్ మిస్త్రీ ఇద్దరూ లేకపోవడంతో ఇక టాటా గ్రూప్ సారథ్యం స్వీకరించేందుకు నోయల్ టాటా కాదనలేదని సమాచారం.

టాటాల మనిషే

రతన్ టాటా సవతి సోదరుడైన నోయల్ టాటాకు.. టాటా గ్రూప్‌తో నలభై ఏళ్లకుపైగా అనుబంధం ఉంది. టాటా గ్రూప్ రిటైల్ కంపెనీ 'ట్రెంట్' బహుముఖ విస్తరణలో నోయల్ టాటాది కీలక పాత్ర. 1998లో ఒక స్టోర్‌తో ప్రారంభించి వివిధ ఫార్మాట్లలో ఆ సంస్థను 700కుపైగా స్టోర్లకు విస్తరించారు. వెస్ట్‌సైడ్, జుడియో, క్రోమాతో పాటు ఇటీవల టాటాల గూటికి చేరిన బిగ్ బాస్కెట్ వంటి కంపెనీలన్నీ ట్రెంట్ గొడుకు కిందే పనిచేస్తాయి. లిస్టెడ్ కంపెనీ అయిన ట్రెంట్ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.1.81 లక్షల కోట్ల వరకు ఉంది. ఇదిగాక టాటా గ్రూప్ కంపెనీలైన వోల్టాస్, టాటా ఇంటర్నేషనల్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ వంటి అనేక టాటా గ్రూప్ కంపెనీలకూ నోయల్ చైర్మన్‌గా ఉన్నారు. వీటికి తోడు టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గానూ నోయల్ టాటా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ నేపథ్యం

నావెల్ హెచ్ టాటా.. నోయల్ టాటా తండ్రి. తల్లి సిమోన్ హెచ్ టాటా స్విట్జర్లాండ్‌కు చెందిన వ్యాపారవేత్త. సిమోన్ హెచ్ టాటా కంటే ముందే నావెల్ హెచ్ టాటా రతన్ టాటా తల్లి సూనూ కమిశారియట్‌ను వివాహం చేసుకున్నారు. ఆ పెళ్లి ద్వారా నావెల్ హెచ్ టాటాకు రతన్, జిమ్మీ జన్మించారు. ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో నోయల్ టాటా మాత్రమే వివాహితుడు. రతన్ టాటా, జిమ్మీ టాటా అవివాహితులు. నోయల్ టాటా భార్య ఆలూ మిస్త్రీ.. రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ పగ్గాలు చేపట్టిన సైరస్ మిస్త్రీకి స్వయానా సోదరి. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ అధినేత పల్లోంజీ మిస్త్రీ కుమార్తె.

షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు టాటా సన్స్‌లో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద ప్రైవేట్ వాటాదారుగా ఉంది. నోయల్ టాటా-ఆలూ మిస్త్రీ దంపతులకు లీ, మాయ అనే కుమార్తెలతో పాటు నెవిల్లే అనే ఒక కుమారుడు ఉన్నారు. ఇందులో లీ టాటా.. ప్రస్తుతం తాజ్ హోటల్స్‌ను నిర్వహించే ది ఇండియన్ హోటల్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, మాయా టాటా క్యాపిటల్ కంపెనీలో ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నారు. కుమారుడు నెవిల్లే కూడా ట్రెంట్, స్టార్ బజార్ సారథ్య బాధ్యతలు చూసుకుంటున్నారు.

ఆదాయ పన్ను వసూళ్లలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ఆదాయ పన్ను (ఐటీ) నికర వసూళ్లు అక్టోబరు 10వ తేదీ నాటికి 18.3 శాతం పెరిగి రూ.11.25 లక్షల కోట్లకు చేరాయి. అందులో వ్యక్తిగత ఐటీ వసూళ్లు రూ.5.98 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇవికాకుండా సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) రూపంలో రూ.30,630 కోట్లు, ఇతర పన్నులు రూ.2150 కోట్లు ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన పన్ను వసూలు మొత్తం రూ.9.51 లక్షల కోట్లు. కాగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అక్టోబరు 10వ తేదీ మధ్య కాలంలో పన్ను రిఫండ్స్ మొత్తం రూ.2.31 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 46 శాతం అధికం. స్థూల ప్రాతిపదికన ప్రత్యక్ష పన్ను వసూళ్లు 22.3 శాతం పెరిగి రూ.13.57 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో వ్యక్తిగత ఐటీ వసూలు రూ.7.13 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూలు రూ.6.11 లక్షల కోట్లుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల రూపంలో మొత్తం రూ.22.07 లక్షల కోట్లు వసూలు చేయాలన్నది ప్రభుత్వం బడ్జెట్లో నిర్దేశించిన లక్ష్యం.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

న్యూఢిల్లీ: విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు అక్టోబరు 4తో ముగిసిన వారంలో 370.9 కోట్ల డాలర్ల మేరకు తగ్గి 70,117.60 వద్ద స్థిరపడ్డాయని ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. అంతకు ముందు వారంలో ఇవి చారిత్రక గరిష్ఠ స్థాయి 70,488.50 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే వారంలో బంగారం నిల్వలు 4 కోట్ల డాలర్ల మేరకు దిగజారి 6,575.6 కోట్ల డాలర్ల వద్ద స్థిరపడ్డాయి.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	77,400 ▲	70,950 ▲	1,02,000 ▲
ముంబై	75,623 ▲	69,271 ▲	89,963 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

12వ తేదీ			
హైదరాబాద్	510	విజయవాడ	525
వరంగల్	512	గోదావరి	525
చిత్తూరు	538	విశాఖపట్నం	525
		డజను గుడ్లు రూ. 78	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	114	విజయవాడ	125
వరంగల్	114	గుంటూరు	125
కరీంనగర్	114	ఒంగోలు	125
మహబూబ్‌నగర్	114	చిత్తూరు	126
కర్నూలు	114	నెల్లూరు	126
విశాఖపట్నం	120	అనంతపురం	126
గోదావరి	125		

పారిశ్రామికం నేలచూపు

న్యూఢిల్లీ: సుమారు రెండు సంవత్సరాల అనంతరం దేశంలో పారిశ్రామికోత్పత్తి ఆగస్టు నెలలో తొలిసారిగా ప్రతికూల వృద్ధిలో ప్రవేశించింది. మైనింగ్, విద్యుదుత్పత్తి రంగాల ఉత్పత్తి క్షీణత కారణంగా పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గత ఏడాది ఆగస్టుతో పోల్చితే మైనస్ 0.1 శాతానికి దిగజారింది. జూలై నెల పారిశ్రామికోత్పత్తి వృద్ధి రేటును కూడా 4.8 శాతం నుంచి 4.7 శాతానికి కుదించారు. గత ఏడాది ఆగస్టులో ఐఐపీ వృద్ధి రేటు 10.9 శాతం ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 4.2 శాతానికి పరిమితమైంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 6.2 శాతంగా ఉంది. ఈ ఆగస్టులో మైనింగ్ రంగం మైనస్ 4.3 శాతం, తయారీ రంగం 0.1 శాతం, విద్యుత్ రంగం మైనస్ 3.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2022 అక్టోబరులో నమోదైన 4.1 శాతం ప్రతికూల వృద్ధి తర్వాత ఐఐపీ నెగిటివ్ జోన్‌లోకి రావడం ఇదే ప్రథమం.

అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లో మార్కెట్

ముంబై: పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడడానికి ముందు ఇన్వెస్టర్లలో నెలకొన్న అప్రమత్తత, అమ్మకాల ఒత్తిడి ప్రభావంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. కొద్ది రోజులుగా విదేశీ నిధులు తరలిపోతూ ఉండడం, రూపాయి బలహీనత, ప్రపంచ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్యాంకింగ్, యుటిలిటీ, ఫైనాన్షియల్ విభాగాల షేర్లలో ఇన్వెస్టర్లు అమ్మకాలు సాగించారు. అయితే మెటల్ విభాగం షేర్లలో జోరుగా కొనుగోళ్లు సాగడంతో నష్టాలు కొంత మేరకు పరిమితం అయ్యాయి. మొత్తం మీద ఆటుపోట్లతో సాగిన పయనంలో సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81381.36 వద్ద ముగియగా నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 వద్ద ముగిసింది. మార్కెట్‌ను ఉత్తేజపరిచే వార్తలేవీ లేకపోవడం వల్ల ట్రేడింగ్ పూర్తిగా సైడ్‌వేస్ ధోరణిలో సాగిందని విశ్లేషకులంటున్నారు.

ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్‌పై సెబీ దర్యాప్తు: ఎస్ఎంఈ విభాగంలోని ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్ షేర్ల లిస్టింగ్‌ను నిలిపివేయాలని బీఎస్ఈని సెబీ ఆదేశించింది. ఐపీఓకు అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తులో సంస్థ చేసినట్టు చెబుతున్న తప్పుడు ప్రకటనలపై సవివరమైన దర్యాప్తు చేపట్టాలని సెబీ నిర్ణయించింది. ఈ దర్యాప్తు 30 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సెబీ గడువు పెట్టింది. ఆ సంస్థ ఐపీఓ ద్వారా సేకరించిన సొమ్మును వడ్డీ ఆర్జించే ఎస్క్రో ఖాతాలో భద్రపరచాలని బీఎస్ఈకి సూచించింది. ఎస్ఎంఈ వేదిక ద్వారా కంపెనీ షేర్ల లిస్టింగ్‌ను బీఎస్ఈ వాయిదా వేసిన 30 రోజుల అనంతరం సెబీ నుంచి ఈ ఆదేశాలు వెలువడ్డాయి. రూ.66-70 ధరల శ్రేణిలో జారీ అయిన ఈ ఐపీఓకి 345 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.45 కోట్లు వసూలు చేయాలన్నది లక్ష్యం కాగా రూ.10,000 కోట్లకు పైబడిన బిడ్లు దాఖలయ్యాయి.

- బర్నర్స్ తయారీ కంపెనీ మయూఖ్ డీల్ ట్రేడ్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ బోర్డు ఆమోదం లభించిందని తెలిపింది. అలాగే రూ.5 ముఖ విలువతో కూడిన ప్రతి షేరును రూ.1 ముఖ విలువతో కూడిన ఐదు షేర్లుగా విభజించేందుకు కూడా బోర్డు ఆమోదం లభించిందని వెల్లడించింది.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

ముంబై: ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ కుదేలవుతోంది. శుక్రవారం మరో 12 పైసలు నష్టపోయి రూ.84.10 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. శుక్రవారం ఉదయం గురువారంతో పోలిస్తే ఒక పైసా నష్టంతో రూ.83.97 వద్ద కొద్దిగా మెరుగ్గానే ప్రారంభమైనా ఇంట్రాడేలో రూ.83.96-84.10 మధ్య ట్రేడైంది. చివరికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.84.10 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న ఎఫ్‌పీఐల అమ్మకాలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మండుతున్న చమురు ధర ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

టయోటా కిర్లోస్కర్ కొత్త అర్బన్ క్రూయిజర్ హైరైడర్



బెంగళూరు: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మార్కెట్లోకి ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌ను విడుదల చేసింది. ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ, స్పోర్టీనెస్, మరింత కంఫర్ట్‌తో దీన్ని తీసుకువచ్చింది. జీ, వీ వేరియంట్స్‌తో హైబ్రిడ్, నియో డ్రైవ్ పవర్‌ట్రెయిన్స్‌తో ఇది అందుబాటులో ఉండనుంది. దేశవ్యాప్తంగా ఉన్న టయోటా డీలర్‌షిప్ కేంద్రాల్లో సమగ్ర ప్యాకేజీతో ఈ అర్బన్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుందని టీకేఎం వెల్లడించింది.

- జేఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (జేఎంఎఫ్‌హెచ్ఎల్ఎల్).. ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఇందులో భాగంగా ఏలూరులో కంపెనీ కొత్త శాఖను ప్రారంభించింది. జేఎంఎఫ్‌హెచ్ఎల్ఎల్‌కు రాష్ట్రంలో ఇది 10వ శాఖ. ఈ కొత్త శాఖ ఏర్పాటుతో దేశవ్యాప్తంగా మొత్తం బ్రాంచీల సంఖ్య 126కి చేరింది.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ అల్ట్రావయొలెట్.. ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తొలి యూవీ స్పేస్ స్టేషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్‌లో 10.3 కిలోవాట్ ఎస్ఆర్‌బీ7 లిథియం అయాన్ బ్యాటరీతో కూడిన ఎఫ్77 మాక్ 2 ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ అందుబాటులో ఉంటాయి.
- ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ వారివో మోటార్ ఇండియా.. బ్యాటరీ స్మార్ట్‌తో జట్టు కట్టింది. ఒప్పందంలో భాగంగా బీ2బీ ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని బ్యాటరీ స్మార్ట్ అందించనుంది. వచ్చే ఏడాది చివరి నాటికి బీ2బీ విభాగంలో 20 వేల స్కూటర్లను విక్రయించాలని వారివో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీ స్వాపింగ్ సేవలను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వారివో భావిస్తోంది.

స్పోర్ట్స్

మహిళల వరల్డ్‌కప్‌లో నేడు

న్యూజిలాండ్ X శ్రీలంక	మ. 3.30
బంగ్లాదేశ్ X దక్షిణాఫ్రికా	రా. 7.30

మ్యాచ్ రా. 7 గం.నుంచి స్పోర్ట్స్ 18లో...

టార్గెట్ .. క్లీన్‌స్వీప్

టీమిండియాలో మార్పులు ? బంగ్లాతో నేడు ఆఖరి టీ20

ఉప్పల్ వేదికగా పోరు



ఉప్పల్ మైదానంలో పిచ్‌ని పరిశీలిస్తున్న కెప్టెన్ సూర్యకుమార్

హైదరాబాద్: తొలి రెండు టీ20ల్లో ఏకపక్ష విజయాలు సాధించిన భారత్..బంగ్లాదేశ్‌తో ఆఖరి మ్యాచ్‌లోనూ ఆ జోరు కొనసాగించడం ద్వారా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తోంది. రెండు జట్ల మధ్య మూడో, చివరి మ్యాచ్ శనివారం ఇక్కడ జరగనుంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో గెలుపొంది వెటరన్ మహ్మదుల్లాకు విజయంతో వీడ్కోలునివ్వాలని బంగ్లాదేశ్ పట్టుదలగా ఉంది. సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే సొంతం చేసుకున్న నేపథ్యంలో రిజర్వ్ ఆటగాళ్లను పరిశీలించే అవకాశముంది. దాంతో లెగ్‌స్పిన్నర్ రవి బిష్ణోయ్, హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాల్లో ఒకరిద్దరికి స్థానం దక్కవచ్చు. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ అంచనాలను అందుకోలేకపోయారు. మొదటి టీ20లో ఇద్దరూ తక్కువ స్కోర్లకే అవుట్‌కాగా..ఢిల్లీ మ్యాచ్‌లో చక్కటి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. ఇక.తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్‌పై మరోసారి అందరి దృష్టీ నిలిచింది. రెండో టీ20లో బంగ్లాదేశ్ బౌలర్లను ఎడాపెడా బాదేసిన నితీష్..బౌలింగ్‌లోనూ రాణించి రెండు వికెట్లు పడగొట్టాడు. సుదీర్ఘకాలం తర్వాత జట్టులో చోటు దక్కించుకున్న మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండు మ్యాచ్‌ల్లోనూ సత్తా చాటాడు. స్పీడ్‌స్టర్ మయాంక్ యాదవ్ 150 కి.మీ.లకుపైగా వేగంతో ఆకట్టుకున్నాడు. 38 ఏళ్ల బంగ్లా వెటరన్ ఆటగాడు మహ్మదుల్లా ఆఖరి టీ20 మ్యాచ్ ఆడబోతున్నాడు. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లంతా విఫలమైన వేళ..మహ్మదుల్లా (41)నే చెప్పుకోతగ్గ స్కోరు చేయడం గమనార్హం. మరి..విజయంతో అతడికి వీడ్కోలు పలకాలంటే బంగ్లాదేశ్ బ్యాటర్లతోపాటు బౌలర్లు అద్భుతంగా రాణించక తప్పదు.



షంటో

జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్, రింకూ సింగ్, హార్దిక్, పరాగ్, సుందర్, వరుణ్/బిష్ణోయ్, అర్ష్‌దీప్, మయాంక్ యాదవ్/హర్షిత్.

బంగ్లాదేశ్: షంటో (కెప్టెన్), పర్వేజ్, లిట్టన్ (కీపర్), తౌహిద్, మహ్మదుల్లా, మెహిదీహసన్, మెహిదీహసన్ మిరాజ్, రిషద్, టస్కిన్, తన్జిమ్ సకిబ్, ముస్తాఫిజుర్

పిచ్: ఈ పిచ్‌పై 2024 ఐపీఎల్‌లో మూడు జట్లు తొలుత బ్యాటింగ్ చేసి 200లకుపైగా పరుగులు చేసి గెలుపొందాయి. అంటే..పరుగుల వరద ఖాయమన్నమాట.

వాతావరణం..

గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో సాయంత్రం వేళ వర్షం కురుస్తోంది. శుక్రవారం కూడా భారీ వర్షం కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పాల్సి వచ్చింది. దాంతో బంగ్లాదేశ్ జట్టు ప్రాక్టీస్‌కు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం వర్షం కురిసే అవకాశం 40 శాతం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే మ్యాచ్ సమయంలో వర్షానికి లేకపోయినా, ఆకాశం మేఘావృతమై ఉంటుందని సమాచారం.



టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్ డీఎస్పీగా విధుల్లో చేరాడు. శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ జితేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలోనే మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టును అందించాడు. రాష్ట్ర కేబినెట్ తీర్మానం మేరకు నిబంధనలను సడలించి, ప్రత్యేక జీవో విడుదల చేసి సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.



ఆస్ట్రేలియా హ్యాట్రిక్

9 వికెట్లతో పాకిస్థాన్‌పై గెలుపు
మహిళల టీ20 వరల్డ్ కప్

దుబాయ్: డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్‌లో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'ఏ' మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. తద్వారా గ్రూప్ టాపర్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంతో సెమీఫైనల్ స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకుంది. మొదట పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. అలియా రియాజ్ (26), సిద్రా అమీన్ (12), ఇరామ్ జావెద్ (12) మోస్తరుగా ఆడారు. గార్డెనర్ నాలుగు, సదర్లాండ్, వేరామ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 11 ఓవర్లలో 83/1 స్కోరుతో ఛేదించింది. కెప్టెన్ హీలీ (37 రిటైర్డ్ హర్ట్), ఎలీస్ పెర్రీ (22 నాటౌట్) మెరిశారు. గార్డెనర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే తదుపరి మ్యాచ్‌లో భారత్‌ను ఆస్ట్రేలియా ఢీకొననుంది.

సంక్షిప్తస్కోర్లు: పాకిస్థాన్: 19.5 ఓవర్లలో 82 ఆలౌట్ (అలియా రియాజ్ 26, సిద్రా అమీన్ 12, ఇరామ్ జావెద్ 12, గార్డెనర్ 4/21, సదర్లాండ్ 2/15, వేరామ్ 2/16); **ఆస్ట్రేలియా:** 11 ఓవర్లలో 83/1 (హీలీ 37 రిటైర్డ్ హర్ట్, ఎలీస్ పెర్రీ 22 నాటౌట్, గార్డెనర్ 7 నాటౌట్, సాదియా ఇక్బాల్ 1/17).

ఫైనల్లో అలాస్కన్‌తో త్రివేణి ఢీ

లండన్: గ్లోబల్ చెస్ లీగ్ ఫైనల్లో టేబుల్ టాపర్ పీబీజీ అలాస్కన్ నైట్స్‌తో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనుంది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో త్రివేణి 9-7తో ఆల్పైన్ ఎస్‌జీ పైపర్స్‌పై గెలిచింది. ఇతర మ్యాచ్‌ల్లో అలాస్కన్ నైట్స్ 14-5తో అమెరికన్ గ్యాంబిట్స్‌పై, గ్యాంజీస్ గ్రాండ్‌మాస్టర్స్ 12-4తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌పై నెగ్గాయి. లీగ్ దశ ముగిసేసరికి అలాస్కన్ 114 పాయింట్లతో టాప్‌లో నిలవగా, త్రివేణి 99 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. శనివారం ఫైనల్ జరగనుంది.

కివీస్‌తో టెస్టులకు రోహిత్ సేన ఇదే..

రిజర్వ్ ఆటగాడిగా నితీశ్



ముంబై: స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఈ జట్టుకు బుమ్రాను వైస్‌కెప్టెన్‌గా నియమించారు. ఈనెల 16న బెంగళూరులో జరిగే తొలి టెస్టుతో ఈ సిరీస్ ఆరంభమవనుంది.

జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్),బుమ్రా (వైస్ కెప్టెన్)యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్‌దీప్; **రిజర్వ్ ప్లేయర్లు:** నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ

సెమీస్‌లో రష్మిక

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ మైసూర్ ఓపెన్‌లో హైదరాబాద్ అమ్మాయి శ్రీవల్లి రష్మిక సెమీఫైనల్లో ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో శ్రీవల్లి 6-2, 6-2తో భారత్‌కే చెందిన ఆకాంక్షపై నెగ్గి టైటిల్‌కు చేరువైంది. అంతకుముందు జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రష్మిక 6-1, 6-3తో తనీషా కశ్యప్‌పై గెలుపొందింది.

చెలరేగిన ఆంధ్ర బౌలర్లు

విదర్భ 118 ఆలౌట్



శశికాంత్ (3/31)

నాగ్‌పూర్: ఆంధ్ర పేస్ బౌలర్లు చెలరేగడంతో రంజీ సీజన్ తొలి మ్యాచ్‌లో విదర్భ జట్టు కుప్పకూలింది. సొంతగడ్డపై శుక్రవారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన విదర్భ.. పిచ్‌ని సరిగా అంచనా వేయలేక తొలి ఇన్నింగ్స్‌లో 38.5 ఓవర్లలో కేవలం 118 పరుగులకే ఆలౌటైంది. అక్షయ్ వాడ్కర్ (46 నాటౌట్) మినహా అందరూ విఫలమయ్యారు. ఆంధ్ర పేసర్లు శశికాంత్ (3/31), స్టీఫెన్ (2/43), సత్యనారాయణ రాజు (2/26)తోపాటు స్పిన్నర్ లలిత్ మోహన్ (2/18) అదరగొట్టారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన ఆంధ్ర జట్టు 33 ఓవర్లలో వికెట్ నష్టానికి 114 పరుగులు చేసింది. అభిషేక్ రెడ్డి (62 నాటౌట్), షేక్ రషీద్ (49 నాటౌట్) క్రీజులో ఉన్నారు. హనుమ విహారి (1) విఫలమయ్యాడు.

పాక్‌కు ఘోర పరాభవం

ఇన్నింగ్స్ తేడాతో ఇంగ్లండ్ విజయం



జాక్ లీచ్ (4/30)

ముల్తాన్: టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఘోర పరాజయాన్ని పాకిస్థాన్ జట్టు మూటగట్టుకుంది. శుక్రవారం ముగిసిన తొలి టెస్టులో ఇంగ్లండ్ జట్టు ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్థాన్ 220 పరుగులకు ఆలౌటైంది. 11వ నెంబర్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ జ్వరం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. సల్మాన్ ఆగా (63), ఆమెర్ జమాల్ (55 నాటౌట్) రాణించారు. ఐదోరోజు పతనమైన మూడు వికెట్లనూ జాక్ లీచ్ సాధించాడు. మొత్తంగా లీచ్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. కాగా 147 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మొదటి ఇన్నింగ్స్‌లో 500కు పైగా పరుగులు సాధించి..ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైన తొలి జట్టుగా పాక్ అపఖ్యాతిని మూటగట్టుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పాక్ 556, ఇంగ్లండ్ 7 వికెట్లకు 823 (డిక్లేర్డ్) పరుగులు చేశాయి. కాగా 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ పాకిస్థాన్ జట్టుకు సొంతగడ్డపై విజయం దక్కలేదు. అప్పటినుంచి 11 టెస్టులాడి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడ కూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరఫున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తునారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.











Printed and published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 208/5A, Diwancheruvu to Velugubanda Road, Palacharla (V), Rajanagaram Mandal, Rajamahendravaram - 533 102, Editor : K. Srinivas, RNI No. APTEL/2004/11740, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N.Prasad.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

విజయ దశమి శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 285

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ. 9.15 -10.47; దుర్ముహూర్తం: ఉ. 6.11-7.44; అమృతఘడియలు: రా. 6.28-8.00; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | రాజమహేంద్రవరం సిటీ

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

జయజయహే మహిషాసుర మర్దని..

దసరా వచ్చింది.. సందడి తెచ్చింది.. ఊరూ వాడా భక్తిలో మునిగితేలారు.. బెజవాడ కనకదుర్గమ్మా తల్లీ అంటూ అమ్మను కొలిచారు.. శరణు మాతా శరణు అంటూ వేడుకున్నారు.. శరన్నవరాత్రులను ఘనంగా జరిపారు.. 8వ రోజైన శుక్రవారం రంగంపేట మండలం వడిశలేరు దేవీ ఆలయంలో దుర్గమ్మ మహిసుర మర్దని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.. జిల్లా వ్యాప్తంగా విజయదశమి సందడి కనిపించింది. ఉత్సవాల్లో నేడు చివరి రోజు శనివారం విజయదశమి సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. - లోపలి పేజీలో







అన్నదాతకు కష్టకాలం

పెరవలి, అక్టోబరు 11 : పంట పండింది.. చేతి కొచ్చింది.. గత రెండు మూడు రోజులుగా వాతావ రణం రైతులను ఉరు కులు పరుగులు పెట్టిస్తోంది.. మాసూళ్లు చేద్దామని బయలు దేరిన రైతాంగం వెనుతిరిగి వస్తు న్నారు. ఎందుకంటే ఎప్పుడు వానొస్తుందో..ఎపుడు ఎండ కాస్తుందో తెలియని పరి స్థితి.అప్పటికప్పుడే ఆకాశంలో మార్పులు వస్తున్నాయి. ఉద యం నుంచి సాయం త్రం వరకు వర్షం కురుస్తూ అప్పుడ ప్పుడూ ఎండ కాస్తూ రైతులను తీవ్ర ఇబ్బం దులకు గురిచే స్తుంది.మరో వైపు రానున్న రోజుల్లో తుఫాన్ హెచ్చరికలు.. దీంతో తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తం గా రైతులు తెగించారు.. శుక్రవారం పలు ప్రాంతాల్లో మాసూళ్లు పెద్ద ఎత్తున సాగా యి.కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు ప్రాంతాల్లో శుక్రవారం ధాన్యం ఆరబోసి సంచుల్లోకి ఎత్తివేశారు.

పాదయాత్రగా విజయవాడ వెళ్లే భక్తులు జాగ్రత్తలు పాటించాలి : ఎస్పీ



కొవ్వూరులో ఏర్పాటు చేసిన షెల్టర్

రాజమహేంద్రవరం,అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): దసరా సందర్భం గా విజయవాడ కాలినడకన వెళ్లే భక్తులు మార్గంలో తగు జాగ్ర త్తలు పాటించాలని ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు. రహదారులపై ప్రయాణించే సమయంలో రోడ్డుకు ఎడమ పక్కన మాత్రమే నడుస్తూ వాహనాల రాకపోకలను గమనించుకుంటూ ఉండాలన్నారు. సర్వీస్ రోడ్లు ఉన్న చోట వాటిని ఉపయోగించుకోవా లన్నారు. విశ్రాంతికి నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే సేదతీరాల న్నారు. రోడ్డుపై చివరన కూర్చోడం, పడుకోవడం వంటివి చేయరా దన్నారు. రాజమహేంద్రవరం గుండా వెళ్లే భక్తుల కోసం భద్రత దృష్ట్యా తాత్కాలిక విశ్రాంతి షెల్టర్లు, త్రాగునీరు ఏర్పాటు చేయ డంతో పాటు రోడ్ సేఫ్టీ మొబైల్స్, హైవే మొబైల్స్ వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు.జిల్లా పరిధిలో ఏడీబీ రోడ్ కలవచర్ల జంక్షన్, గామన్ బ్రిడ్జి ప్రవేశంలోని జీరో పాయింట్, కొవ్వూరు టోల్‌గేట్, దేవరపల్లి డైమండ్ జంక్షన్, అనంతపల్లి టోల్‌గేట్‌ల వద్ద ఏర్పాటు చేసిన విశ్రాంతి షెల్టర్లను భక్తులు వినియోగించుకోవాలని కోరారు. జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్ దసరా శుభాకాంక్షలు



రాజమహేంద్రవరం సిటీ, అక్టో బరు 11 : జిల్లా ప్రజలందరికి విజ యదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని క లెక్టర్ పి.ప్రశాంతి తెలి పారు.ఈ మేరకు శుక్ర వారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని నవరాత్రులు ప్రతి ఇంటి వద్ద భక్తి శ్రద్ధలతో కొలుస్తారన్నారు. శక్తికి,ధైర్యానికి ప్రతీక అయిన అమ్మవారి అవతారాల నుంచి స్ఫూర్తి పొం దాలన్నారు. స్త్రీకి సమానా వకాశాలు కల్పించేందుకు ముందడుగు వేయాలని కోరారు.



- పోటెత్తిన దరఖాస్తుదారులు
- తూర్పుగోదావరి లక్ష్యం 3750
- వచ్చినవి 4382 దరఖాస్తులు
- డిపాజిట్ రూ.87.64 కోట్లు
- రాష్ట్రంలో జిల్లాకు 3వ స్థానం
- 14న లాటరీ.. 15 నుంచి షాపులు

125 షాపులకు 4382 దరఖాస్తులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో మద్యం దరఖాస్తులు కిక్కిచ్చాయి. కొత్త మద్యం షాపులకు ప్రభుత్వం 1 నుంచి 11 వరకూ దరఖాస్తులు స్వీకరి ంచింది.అయితే వారం రోజులు నీరసంగా సాగడంతో అధికా రులు ఆందోళన చెందారు.కానీ చివరి రెండు రోజులు జోరందుకున్నాయి.చివరి రోజు అయిన శుక్రవారం ఏకంగా 850 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని మండలాలను యూనిట్‌గా తీసుకొని 125 షాపులను నోటిపై చేశారు. 3750 దరఖాస్తులను లక్ష్యంగా అంచనా వేయగా 4,382 మంది దరఖాస్తు చేసుకు న్నారు.అంటే జిల్లా నుంచి దరఖాస్తు రుసుం ద్వారా సర్కారు ఖజానాకు రూ.87.64 కోట్లు జమయ్యాయి. రాష్ట్రంలో మన జిల్లా 3వ స్థానంలో నిలిచింది. 14వ తేదీన లాటరీ తీయను న్నారు.15వ తేదీ నుంచి ప్రైవేటు షాపులు తెరుచుకుంటాయి.

ఒక్కో షాపునకు 35 మంది

జిల్లాలోని మండలాలను యూనిట్లుగా తీసుకొని 125 మద్యం షాపులను నోటిపై చేశారు. వీటికి 4382 దరఖాస్తులు అందాయి. అంటే సరాసరిన ఒక్కో షాపునకు 35 మంది పోటీ పడుతున్నారు. దీంతో లాటరీలో ఎవరికి షాపు దక్కుతుందో అనే టెన్షన్ ఎక్కువైంది. ఒకవేళ షాపు రాకపోతే దరఖాస్తు రుసుం రూ.2లక్షలు వదులుకోవాల్సిందే.ఈ సారి కొత్తవారు ఎక్కువ మంది దరఖాస్తులు సమర్పించినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా ఐదేళ్ల కిందట వ్యాపారంలో ఉన్నవారు రం గంలోకి దిగినట్టు కనిపిస్తోంది.వాస్తవానికి జిల్లాలో దాదాపు 25 బార్లు ఉన్నాయి.వీళ్లు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ఉం టారు. దరఖాస్తుల్లో జిల్లాలోని నిడదవోలు ఎక్సయిజ్ స్టేషను మొదటి స్థానంలో నిలిచింది.గోపాలపురం మండలంలో 3 షాపులకు అత్యధికంగా 187 మంది పోటీలో ఉండగా.. అనప ర్తిలో 6 షాపులకు అత్యల్పంగా 99 మంది బరిలో ఉన్నారు.

దరఖాస్తుదారులకు బెదిరింపులు..

రాజమహేంద్రవరం సౌత్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి రాజానగరం మండలానికి చెందిన వారు కొంత మంది దర ఖాస్తు చేయడానికి రాగా అప్పటికే అక్కడ ఉన్న ఓ లిక్కర్ వ్యా పారి వాళ్లను బెదిరించారు. కేవలం ఒక్క దరఖాస్తుకైనా అనుమ తివ్వమని కోరగా ఒక్క దరఖాస్తుకు మాత్రమే అను మతిచ్చారు. ఇలా చాలా చోట్ల జరిగినట్టు సమాచారం. కడియంలో ఒక షాపునకు అత్యధికంగా 38 దరఖాస్తులు వచ్చాయి. రాజమహేంద్రవరం అర్బన్‌లో ఒక షాపునకు 18, మరొక షాపునకు 19 అత్య ల్పంగా దరఖాస్తులు అందాయి.

దరఖాస్తులు వచ్చాయిలా..

నియోజకవర్గం	నోటిఫై	దరఖాస్తులు	సరాసరి
రాజానగరం	13	442	34.00
రాజమమండ్రి సిటీ	28	618	22.07
రాజమండ్రి రూరల్	17	564	33.17
నిడదవోలు	19	837	44.05
కొవ్వూరు	16	715	44.62
అనపర్తి	13	239	18.38
జగ్గంపేట(గోకవరం)	05	142	28.40
గోపాలపురం	14	765	54.64

● ఏ మండలంలో ఎన్ని

మండలం	నోటిఫై	దరఖాస్తులు	సరాసరి
రాజానగరం	7	188	26.90
సీతానగరం	2	106	53.00
కోరుకొండ	4	148	37.00
రాజమండ్రి సిటీ	28	618	22.10
రాజమండ్రి రూరల్	11	349	31.70
కడియం	6	215	35.80
నిడదవోలు	9	380	42.20
పెరవలి	5	250	50.00
ఉండ్రాజవరం	5	207	41.40
కొవ్వూరు	8	340	42.50
చాగల్లు	4	192	48.00
తాళ్లపూడి	4	182	45.50
అనపర్తి	6	99	16.50
రంగంపేట	2	53	26.50
బిక్కవోలు	5	87	17.40
గోకవరం	5	142	28.40
గోపాలపురం	3	187	62.30
నల్లజర్ల	6	298	49.70
దేవరపల్లి	5	280	56.00
మొత్తం	125	4382	34.60



రాజమహేంద్రవరం స్టేషన్‌లో ఎక్సయిజ్‌దారుల క్యూ

గోపాలపురం నియోజకవర్గం టాప్..

నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే గోపాలపురం నియోజ క వర్గం టాప్‌లో ఉంది.ఇక్కడ 14 షాపులను నోటిఫై చేయగా 765 మంది పోటీపడుతున్నారు.ఒక్కో షాపునకు 54.64 దర ఖాస్తులు అందాయి.అనపర్తి చివరిస్థానంలో ఉంది. ఈ నియో జకవర్గంలో 13 షాపులకు 239 మంది దరఖాస్తు చేశారు. ఒక్కో షాపునకు సరాసరిన 18.38 దరఖాస్తులు అందాయి. రాజమహేంద్రవరం నియోజకవర్గంలో 28కి 618 దరఖాస్తులు రావడం విస్మయానికి గురిచేస్తోంది. జిల్లా కేంద్రంలో ఒక్కో షాపునకు సరాసరిన 22 మంది పోటీదారులు మాత్రమే ఉన్నా రు. దీనికి సిండికేట్ మహిమే కారణంగా కనిపిస్తోంది. సిటీలో టీడీపీ,జనసేన నుంచి ఓ నలుగురు నాయకులు మద్యం షాపు లపై కన్నేశారు. ఈ విషయం పైకి తెలిసి మొట్టికాయలు వేయ డంతో వాళ్లను మార్చివేసి మరో ఆరుగురిని రంగంలోకి దించి ఏమార్చారు.రూరల్‌లో 8 మంది కలిసి వాసి పరీక్షించు కుంటు న్నారు.ఈ క్రమంలో సిటీ,రూరల్‌లో అప్లికేషన్లు అనుకు న్నంత సంఖ్యలో రాలేదని తెలుస్తోంది.అన పర్తి నియోజకవర్గం లో ఇదే పరిస్థితి నెలకొంది. ఒక్కో షాపునకు కేవలం 18 దర ఖాస్తులు రావడం చర్చనీయాంశమైంది.మండలాన్ని యూని ట్‌గా నిర్ణయించడంతో ఆ మండలంలో ఎక్కడైనా షాపు ఏర్పా టు చేసుకొనే వెసులుబాటు ఉంది. దీంతో షాపులన్నీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తలెత్తుతాయి.

రైతులు ఏ రైస్‌మిల్లుకైనా ధాన్యం తరలించవచ్చు

జేసీ చిన్నరాముడు

చాగల్లు, అక్టోబరు 11 : రైతులు పండించిన ధాన్యం సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్టు జేసీ ఎస్ చిన్నరాముడు తెలిపారు. చాగల్లు రైస్‌మిల్లును శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఊనగట్ల సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమా వేశంలో రైతులతో మాట్లాడారు. రైతు పండిం చిన ధాన్యం తనకు ఇష్టమొచ్చిన రైస్‌మిల్లుకు తరలించుకోవచ్చున ని చెప్పారు. ఎటువంటి ఆంక్షలు లేవన్నారు. ధాన్యం తరలించిన 48 గంటల్లో సొమ్ము జమయ్యేలా ప్రభుత్వం చర్య లు చేపడుతుందన్నారు. ప్రస్తుతం వాతావ రణశాఖ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికా రులు, రైస్‌మిల్లుల యజమానులు సమ న్వయంతో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కార్య క్రమంలో తహశీల్దార్ ఎం.మెరికమ్మ, వ్యవ సాయ అధికారి కే.వేణుగోపాలకృష్ణ, సీఆర్ఎస్ ఆర్ఐ సునీత తదితరులు పాల్గొన్నారు.

14 ఓపెన్ రీచ్‌లకు అనుమతి

రాజమహేంద్రవరం , అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి : జిల్లా పరిధిలో 14 ఓపెన్ రీచ్‌లకు శుక్రవారం అను మతిచ్చారు. ఇటీవల టెం డర్లు పిలిచిన 17 ఓపెన్ రీచ్‌లకు 145 దరఖాస్తులు అందాయి.వీటిలో 14 ఓపెన్ రీచ్‌లను ఖరారు చేశారు. పెరవలి మండ లం ముక్కా మల/2, కాకరపర్రు-1 ర్యాం పులకు దరఖాస్తులు వచ్చి నప్పటికీ బిడ్ దాఖలు చేయని కారణంగా ఆ దర ఖాస్తులను పరిగణనలోకి తీసుకోలేదు. ఇక తూర్పు పశ్చిమగోదావరి రెండు జిల్లాల సరిహద్దుల వివాదం కారణంగా మల్లేశ్వరం ర్యాంపును కూడా ఆపారు. ఈ నెల 16వ తేదీ నుంచి ఓపెన్ రీచ్‌లు తెరుచుకోను న్నాయి. ప్రస్తుతం ఇసుక కొరత ప్రజలను పీడిస్తోంది. డీసిల్టేషన్ ర్యాంపుల నిండా ఇసుక దర్శనమిస్తున్నా ఎవరికీ ఇసుక అందడం లేదు. గాయత్రి ర్యాంపులో కావాల్సినంత ఇసుక ఉన్నప్పటికీ ఒక ర్యాంపు నుంచి కాకినాడ ప్రాంతంలో బల్క్ ఆర్డర్లకు వెళుతోంది. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న 24 గంటల్లో ఇసుక సరఫరా అవుతుందని అధికారులు చెబుతున్నా ఎక్కడా అమలు కావడంలేదు.ఓపెన్ ర్యాంపులు రావడంతో ఇసుక కొరత తీరే అవకాశం ఉంది.

ఆడపిల్లల రక్షణ.. అందరి బాధ్యత

అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో కలెక్టర్ ప్రశాంతి

రాజానగరం, అక్టోబరు 11 : బాలికలు భవిష్యత్తులో మహిళా శక్తిగా ఎద గాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆకాంక్షించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సర్పంచ్ కుందేటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. దసరా నవరాత్రుల్లో అమ్మవారిని తొమ్మిది అవతారాల్లో కొలుస్తారని, విజయదశమి పర్వదినం వేళ అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. శక్తికి ప్రతి రూపంగా స్త్రీని కొలవడం జరుగుతుందన్నారు. సమాజంలో ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యుడు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బాలికలకు సమాన హక్కులు ఉన్నాయని వాటిని పరిరక్షించే విషయంలో తల్లిదండ్రులు వివక్ష లేకుండా వ్యవహరించా లన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారి కె.విజయ కుమారి మాట్లాడుతూ బంగారు కొండ ప్లస్ కార్యక్రమం ద్వారా బాలికలు, చిన్నారుల్లో బలహీనంగా ఉన్నవారిని సాధారణ స్థితికి తీసుకొచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింద న్నారు.డీఈవో వాసుదేవరావు మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తూ.. పాఠశాలలకు పంపించకపోతే అది నేరంగా పరిగణించే అవకాశం ఉందన్నారు. బేటీ బచావో.బేటీ పడావో పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, ఐసీడీఎస్ సీడీపీవో టి.నాగమణి, తహశీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంఈవో జ్యోతి ప్రసాద్, సీఐ ఎస్.ప్రసన్న వీరయ్య గౌడ్ పాల్గొన్నారు.



బాలికా దినోత్సవంలో కలెక్టర్ ప్రశాంతి, దుర్గాదేవి అలంకరణలో బాలికలు



పుష్పాలు..అధరహో

కడియం, అక్టోబరు 11: కడియపులంక పూలమార్కెట్ దసరా శోభను సంతరించు కుంది. నిత్యం రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు ఈ మార్కెట్ నుంచి పూలు ఎగుమతి అవు తుంటాయి. శరన్నవరాత్రులు, మరో వైపు శుభముహూర్తాలు ఉండడంతో కడియపు లంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌కు మంచి డిమాండ్ ఏర్పడింది. మామూలు రోజుల్లో సాధారణంగా ఉండే పూల ధరలు శరన్నవ రాత్రులు సందర్భంగా పెరిగాయి.

పూల ధరలు ఇలా...

ఎల్లో చామంతి(కిలో)	రూ. 300
వైట్ చామంతి(కిలో)	రూ. 500
కలర్ చామంతి(కిలో)	రూ. 500
రెడ్ బంతి(కిలో)	రూ. 150
ఎల్లో బంతి(కిలో)	రూ. 160
డచ్ పూలు(20 పూలు)	రూ. 250
జర్బేరా(10 పూలు)	రూ. 100
కనకంబరం (బారు-1)	రూ. 300
జాజులు(కిలో)	రూ. 1500
మల్లెలు(కిలో)	రూ. 1500
కాగడాలు(కిలో)	రూ. 100
గులాబీ 100 పూలు	రూ. 75

సాఫ్ట్‌వేర్ ఇంజనీరు బలవన్మరణం!

రాజమహేంద్రవరం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అనుమానాస్పద మృతిపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..బొమ్మూరు తారకరామానగర్‌కి చెందిన మల్లిన వీరవెంకట రవి(42) తన కుటుంబంతో హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లో నివాసం ఉంటున్నాడు. అక్కడ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఆదాయం సరిపోకపోవడంతో షేర్ మార్కె ట్‌లో కూడా పెట్టుబడి పెట్టేవారు. ఈ క్రమంలో నష్టాలు రావడంతో అధికంగా అప్పులు చేశారని ప్రాథమికంగా తెలిసిందని సీఐ వెల్లడించారు. అప్పులు తీర్చడానికి అత్త మామలు ఇచ్చిన ఒక ఎకరం పొలం అమ్మేశారు. కానీ ఇంకా అప్పులు పేరుకుపోయాయి. ఈ క్రమంలో ఇంట్లో గొడవలు మొదలయ్యాయి.దీంతో ఆయన మూడు రోజుల కిందట రాజమహేంద్రవరంలోని తన తల్లి దగ్గరకు వచ్చాడు. శుక్రవారం ఉదయం చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.







తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం



దేవరపల్లిలో రతన్‌టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జనసేన ఇన్‌చార్జ్ సువర్ణరాజు, నాయకులు

రతన్‌టాటా మృతి దేశానికి తీరనిలోటు

దేవరపల్లి, అక్టోబరు 11: రతన్‌టాటా భారతదేశ దిగ్గజం పారిశ్రామికవేత్త మృతి పారిశ్రామిక రంగానికి తీరని లోటని గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ సువర్ణరాజు అన్నారు. దేవరపల్లిలో డిగ్రీ కాలేజీ వద్ద రతన్‌టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ రతన్‌టాటా పారిశ్రామికవేత్తే కాదని గొప్ప సామాజ సేవకుడని ఆయనకు వచ్చే లాభంలో 65శాతం సమాజసేవకే ఖర్చుపెట్టాడని అన్నారు. గుండిసూది నుంచి గూడ్స్ రైలు వరకు స్వతంత్ర్యం రాకముందే దేశంలో ఉన్నత పారిశ్రామికంగా ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు. ఆయన గొప్ప జాతీయవాదని ఆయన మృతి భారతదేశానికి తీరనిలోటని కరోనా కష్టకాలంలో రూ.1500కోట్లు ఆయన కరోనా నిర్మూలనకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చప్పటి శివనాగప్రసాద్, పసుపులేటి ప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు, దాసరి శేషు, పోలుమాటి నాని, అడబాల మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

నమ్మించాడు...వంచించాడు

నల్లజర్ల, అక్టోబరు 11: ప్రేమిస్తున్నానని వెంటపడ్డాడు. ఆపై పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భం దాల్చాక యువతిని మోసం చేసిన యువకుడిపై నల్లజర్ల పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతపల్లి గ్రామానికి చెందిన యువతి సోదరుడి ఇంటికి, అదే గ్రామానికి చెందిన పెనుమాక సురేష్ తరచూ పనిమీద వస్తూ ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని శారీరకంగా దగ్గరయ్యాడు. దీంతో గత నెల 29న ఆమెకు కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. వైద్యులు పరీక్షించి గర్భవతి అయినట్టు నిర్ధారించారు. దీనికి కారకుడైన సురేష్‌కు ఈ విషయం చెప్పడంతో ఎదురు తిరిగాడు. దీనిపై గురువారం రాత్రి నల్లజర్ల పోలీసులకు యువతి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సీఐ ఈ ఘటనపై విచారించి కేసు నమోదు చేసి యువకుడిని అరెస్ట్ చేశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

కొవ్వూరు, అక్టోబరు 11: ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒక వృద్ధురాలు మృతి చెందినట్లు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు ఎస్ఐ కె.జగన్మోహనరావు తెలిపారు. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేటకు చెందిన పులి కాటయ్య అతని భార్యలు అనంతమ్మ (73), సుబ్బమ్మలు కొంతకాలం క్రితం కొవ్వూరు వచ్చేశారు. ఫినాయిల్ అమ్ముకుంటూ కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జి టోల్‌గేటు వద్ద నివాసం ఉంటున్నారు. కొంత కాలం క్రితం కాటయ్య మృతి చెందాడు. శుక్రవారం అనంతమ్మ(73) రాజమహేంద్రవరం ఆసుపత్రికి వెళ్లడానికి టోల్‌గేటు సెంటర్‌లో రోడ్డు ప్రక్క నిల్చుంది. నిడదవోలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాజమహేంద్రవరం నుంచి నిడదవోలు వెళుతూ టోల్‌గేటు వద్ద నిల్చున్న అనంతమ్మను ఢీకొట్టగా తీవ్రంగా గాయపడింది. సమాచారం తెలిసిన వెంటనే కొవ్వూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన అనంతమ్మను కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ధృవీకరించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతురాలికి వరుసకు చెల్లెలు అయిన సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు ఎస్ఐ జగన్మోహనరావు తెలిపారు.

భవానీదీక్షదారులకు వితరణ



భవానీదీక్షదారులకు విశ్రాంతి, తాగు నీరు ఏర్పాటు చేసిన పోలీసులు

నల్లజర్ల, అక్టోబరు 11: విజయవాడకు పాదయాత్ర చేస్తున్న భవానీదీక్షదారులకు విశ్రాంతి, తాగునీరు కల్పించేందుకు నల్లజర్ల పోలీస్‌స్టేషన్ సమీపంలో బస ఏర్పాటు చేసినట్టు నల్లజర్ల సీఐ శ్రీనివాస్ తెలిపారు. పాదయాత్రగా విజయవాడ వెళుతున్న భవానీదీక్ష దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



సుభద్రపాలెం నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీ

నల్లజర్ల, అక్టోబరు 11: మండలంలోని ఎర్ర కాల్వ నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. మొన్నటి వరకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మాఫియా నేరుగా లారీల ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. పగలు ట్రాక్టర్లలో కాల్వ నుంచి ఇసుక డంపింగ్ చేసి రాత్రి సమయంలో లారీల్లో దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇటీవల సుభద్రపాలెం ఇటుకబట్టీల వద్ద డంపింగ్ చేసిన ఇసుకను లారీలో తరలిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. పోతవరంలో కూడా లారీలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో పోతవరం, సుభద్రపాలెం, అనంతపల్లి, కవులూరు, నబీపేట నుంచి 50 లారీలకు పైగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం. అధికారులు ఎర్రకాల్వ నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎర్రకాల్వలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేకున్నా తవ్వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మధు

మతం పేరుతో రాజకీయాలా!

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 11: నేడు కొందరు పాలకులు మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, దీన్ని సీపీఐ చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో ఆయిల్, క్లాత్, ఆర్టీసీ సెక్షన్ల శాఖా సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధు మాట్లాడుతూ మతోన్మాదం అభివృద్ధి నిరోధకుల సృష్టి వారి నినాదమన్నారు. అది దేశ రాజకీయాల లౌకిక స్వభావాన్ని తునాతునకలు చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో, లౌకిక వాదాన్ని పరిరక్షించడంలో సీపీఐ శ్రేణులు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో జట్ల సంఘం అధ్యక్షుడు కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

తేది: 12-10-2024

కొవ్వూరులో 16 మద్యం షాపులకు 715 దరఖాస్తులు

కొవ్వూరు, అక్టోబరు 11: కొవ్వూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 16 మద్యం దుకాణాలకు 715 దరఖాస్తులు వచ్చాయని కొవ్వూరు ఎక్సైజ్ సీఐ జి.సత్యనారాయణ తెలిపారు. ఆఫ్‌లైన్‌లో 477, ఆన్‌లైన్‌లో 238 దరఖాస్తులు స్వీకరించామన్నారు. కొవ్వూరులో 3 మద్యం షాపులకు 133, మండలంలో 5 షాపులకు 205, చాగల్లు మండలంలో 4 షాపులకు 193, తాళ్ళపూడి మండలంలో 4 షాపులకు 184 దరఖాస్తులు దాఖలైనట్టు సీఐ తెలిపారు. ఈ నెల 14న రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో ఉదయం 8 గంటలకు డ్రా పద్ధతిలో షాపులు కేటాయించనున్నామని తెలిపారు.




కొవ్వూరులో మహిషాసుర మర్దినిగా జ్ఞాన సరస్వతి అమ్మవారు. పక్క చిత్రంలో కొవ్వూరు బసివిరెడ్డిపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో సహస్ర కమాలార్చన చేస్తున్న పండితులు



చాగల్లు శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో చామంతిపూల అలకరణలో పార్వతీదేవి

జయజయహే మహిషాసురమర్దిని

• దేవీ ఆలయాల్లో మహిళల కుంకుమ పూజలు • భవానీ భక్తులతో ఆలయాలు కిటకిట

కొవ్వూరు, అక్టోబరు 11: శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం దుర్గాదేవిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు. దుర్గాష్టమి సందర్భంగా పట్టణంలోని బసివిరెడ్డిపేటలోని జై గోవింద ధర్మ ప్రచార ఆచార్య సిద్ధాంత పీఠంలోనున్న శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకుడు గొడవర్తి వేణుగోపాలచార్యులు పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దేవగుప్తాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో అమ్మ వారికి సహస్ర కమలార్చన చేశారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోపాలపురం: శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం శ్రీమాతంగమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఓంకార్ ఫెర్టిలైజర్స్ ఆర్థిక సాయంతో అన్నసమారాధన జరిపారు. మాతంగమ్మ అమ్మవారు కాళికామాతగా దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

చాగల్లు: శరన్నవరాత్రుల్లో భాగంగా పార్వతి సమేత శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. పార్వతీదేవిని చామంతిపూలతో అలంకరించారు. వల్లుగుంట కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. పాటిమ్మపేట పిడింగొయ్యి వద్దనున్న బాలకనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. దానవయ్యిపేట వేణుగోపాల స్వామి ఆలయం లోనున్న చిట్టి కనకదుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కల్యాణం జరిపారు.



గామన్ బ్రిడ్జి టోల్‌గేటు వద్ద భవానిదీక్షదారులకు విశాంత్రి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన పోలీసులు

భవానీ భక్తులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

కొవ్వూరు, అక్టోబరు 11: శరన్నవరాత్రులను పురస్కరించుకుని విజయవాడకు కాలినడకన వెళ్లే భవానీదీక్షదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని పట్టణ సీఐ పి.విశ్వం అన్నారు. శుక్రవారం కొవ్వూరు గామన్ బ్రిడ్జి టోల్‌గేటు వద్ద భవానిదీక్షాదారులకు షెల్టర్లు, తాగునీరు వంటి సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున భవానీమాలదారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యాత్ర సమయంలో మందులు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎక్కడపడితే అక్కడ విశ్రాంతి తీసుకోవద్దని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే మాత్రమే తీసుకోవాలన్నారు. గామన్ బ్రిడ్జి వద్ద సీఐ విశ్వం భవానీదీక్షాదారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జీజీ ప్రకాష్, హెచ్‌సీలు ఆర్.సాంబమూర్తి, ఎం.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం సొసైటీకి కొత్త హంగులు

గోపాలపురం, అక్టోబరు 11: గోపాలపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం కొత్త హంగులు దిద్దుకుంటోంది. గత ప్రభుత్వంలో అప్పటి సొసైటీ అధ్యక్షుడు పట్టించుకోకపోవడంతో భవనం స్లాబ్ శిథిలావస్థకు చేరి కార్యాలయంలోని రికార్డులు, కంప్యూటర్ తడిపోయేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు చొరవతో భవనం మరమ్మతులను ప్రారంభించారు. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా నూతన సొసైటీ అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టే సమయానికి మరమ్మతులన్నీ యుద్ధ ప్రాతిపాదికన పూర్తి కానున్నాయి.



మరమ్మతులు చేస్తున్న సొసైటీ భవనం



అధ్వానంగా మారిన దొమ్మేరు, నందమూరు రహదారి

దొమ్మేరు-నందమూరు రోడ్డు చేపట్టరూ

కొవ్వూరు, అక్టోబరు 11: దొమ్మేరు కనకదుర్గమ్మ ఆలయం నుంచి నందమూరు రోడ్డు నిర్మాణం చేపట్టాలని టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి కెవికె రంగరావు కోరారు. దొమ్మేరు, నందమూరు రహదారి గుంతలుపడి, వర్షం వస్తే నీరు నిలబడిపోయి అపారిశుధ్యాన్ని తలపిస్తున్నది. ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు భయబ్రాంతులకు గురవుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను బయటకు తరలించాలంటే కష్టంగా మారిందన్నారు. దొమ్మేరు నుంచి కిలోమీటరు దూరంలో నేషనల్ హైవే ఉందని, అక్కడకు చేరుకోవాలంటే చాలా ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజలు, రైతుల సౌకర్యార్థం ఈ రహదారి గుంతలు పూడ్చి, పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టడంతో పాటు విద్యుత్ దీపాలు వేయాలని ఆయన అధికారులను కోరారు.

ఇస్-సానిటరీ లెట్రిన్ లేని జిల్లాగా తూర్పుగోదావరి

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు(ఇస్-శానిటరీ లెట్రిన్) లేని జిల్లాగా ప్రకటించినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు ఆదే శాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 300 గ్రామ పంచాయ తీలు, రాజమహేంద్రవరం కార్పొరేషన్, కొవ్వూరు, నిడదవోలు మునిపిపాలిటీల పరిధిలో సర్వే నిర్వహించినట్టు చెప్పారు. ఈ సర్వేలో జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ ఎవ్వరూ లేరని, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేవని జిల్లా పంచాయతీ కార్యాలయం, కార్పొరేషన్, మునిసిపల్ కార్యాలయాల నుంచి నివేదికలు అందాయన్నారు. వాటి ఆధారంగా మాన్యువల్ స్కావెంజర్స్ ఫ్రీ, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు లేని జిల్లాగా ప్రకటించినట్టు చెప్పారు. ఈ విషయమై ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 24లోపు సంబంధిత మునిసిపాలిటీ/మండల పరిషత్ అధికారుల ద్వారా మీ వివరాలు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత కార్యాలయం, రాజమహేంద్రవరం ఆర్డీవో కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

పందలపాకలో యువకుడి ఆత్మహత్య

బిక్కవోలు, అక్టోబరు 11: పందలపాక గ్రామంలో శుక్రవారం అవల రెడ్డి మనోహర్(27) ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ వివరాల ప్రకారం.. మనోహర్ మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తూ దసరా సెలవుల నిమిత్తం శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చాడు. ఆపై తల్లి దుర్గ పక్కంటికి వెళ్లడంతో మనోహర్ తలుపులు మూసేసి ఉరి వేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.



కాతేరులో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న మహిళలు

ఘనంగా బతుకమ్మ సంబరాలు

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 11: కాతేరు శ్రీదేవినగర్ బీసీ కాలనీలో శ్రీ విజయదుర్గాదేవి ఆలయం వద్ద గోపూజ, తులసి పూజ, సరస్వతీ పూజ, లలితా సహస్ర పారాయణం, బుర్ర కథ, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బలగం కిరణ్, ఉప్పాడి సూరిబాబు, పెండ్యాల నాగబాబు, మల్లువలస రాంబాబు, యానాపు మధు, బందరు అప్పారావు,బి.లక్ష్మి పాల్గొన్నారు.

విజయదుర్గమ్మ ఆలయ ప్రారంభోత్సవం

ధవళేశ్వరం, అక్టోబరు 11: స్థానిక ఎర్రకొండ నేతాజీనగర్‌లోని విజయదుర్గమ్మ ఆలయాన్ని టీడీపీ నాయకుడు సావాడ శ్రీనివాసరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి చేశారు. రూపుమారిన ఈ ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ నాయకులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. కార్యక్రమంలో మార్ని వాసుదేవరావు, మచ్చేటి ప్రసాద్, పండూరి అప్పారావు, పిన్నంటి ఏకబాబు, సావాడ శ్రీనివాసరెడ్డి, గుర్రాల వెంకట్రావు, బి.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కానూరు-తీపర్రు మధ్య రోడ్డు ధ్వంసమవడంతో పైకి లేస్తున్న దుమ్ము

ఈ రోడ్డుపై ప్రయాణమెలా..

కానూరు-తీపర్రు రహదారిలో ప్రయాణం నరకం

పెరవలి, అక్టోబరు 11: నిడదవోలు-నరసాపురం రోడ్డు పది కిలోమీటర్ల మేర అధ్వానంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డును వెడల్పు చేసి తారు పోసినప్పటికి ఆరునెలలకే పాడైపోయి గుంతలుపడింది. అప్పటి నుంచి తరచూ రోడ్డుకు మరమ్మతులు చేస్తూనే ఉన్నారు. పెనుగొండ నుంచి నిడదవోలు వరకు 25 కోట్లతో ఈ రోడ్డును అభివృద్ధి చేశారు. ప్రస్తుతం తారు కనిపించకుండా ఎక్కడికక్కడ గోతులుపడి రాళ్ళు పైకి లేచిపోయాయి. వాహనదారులు రాకపోకలు సాగించే సమయంలో దుమ్ము లేచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఈ రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉచిత మొబైల్ భోజనానికి ఐదేళ్లు

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 11: రాజమహేంద్రవరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఉచిత మొబైల్ భోజనాల పంపిణీ ప్రారంభించి శనివారానికి ఐదేళ్లు పూర్తవుతుందని నిర్వాహకుడు గుబ్బల రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పుష్కరాలరేవు వద్ద శనివారం నిరాశ్రయులు, పేదలకు భోజనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ ఐదేళ్లలో 16,722 మంది వలంటీర్లు సహకారం అందించారని, రాజమహేంద్రవరం చరిత్రలో తొలిసారిగా తమ సంస్థ ద్వారా పుష్కర ఘాట్, ప్రభుత్వాసుపత్రి వద్ద మొబైల్ వాహనం ద్వారా ఉచిత భోజన పంపిణీ నిరాటకంగా చేస్తున్నామన్నారు. ఇప్పటికి 1460 రోజులు పూర్తి చేశామన్నారు.









తీపర్రు వద్ద గోదావరి తీరంలో ఆకాశంలో ఇంద్రధనస్సు

ఎన్నెన్నో అందాలు..

సూర్యుడు ఉదయిస్తుండగానే వర్షం కురిసింది. అదే సమయంలో ఆకాశంలో ఒకవైపు హరివిల్లు, మరోవైపు వెండి మబ్బులు ప్రకృతి ప్రేమికులను కనువిందుచేశాయి. శుక్రవారం ఉదయం తీపర్రు గోదావరి తీరంలో తూర్పువైపున వెండి మబ్బులు కనిపించగా, అదే సమయంలో పడమర వైపు హరివిల్లు చూపరులను అలరించింది. • పెరవలి



ఆకాశంలో అలరించిన వెండి మబ్బులు



మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం శాసనసభ్యులు